

2వ పేజీలో...

# జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

శుక్రవారం 08, ఆగష్టు 2025 | 16 పేజీలు




# పాలస్తీనాపై ఇజ్రాయిల్.. యుద్ధోన్మాదం

పాలస్తీనాకు ఖమ్మంలో సబ్బండ వర్గాల సంఘీభావ ర్యాలీ

**ఖమ్మం, ఆగష్టు 7, ప్రభాతవార్త :** పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధోన్మాద చర్యలకు దిగుతూ అమాయక ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఇజ్రాయిల్ దమన కాండను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో పెద్ద ఎత్తున సబ్బండ వర్గాలు పాలస్తినాకు అనుకూలంగా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు.పాలస్తీనా ప్రజలకు ఆహా రం, నీరు, వెళ్లకుండా అడ్డుకుంటూ వేలాదిమంది ప్రజల ఆకలి చావులకు కారణమవుతున్న ఇజ్రాయిల్ అమానుష దాడిని నిరసిస్తూ గురువారం ప్రజాస్వామ్యక వాదులు, మేధావులు వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు, విద్యార్థులు, మహిళలు, ఖమ్మం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.



ఈ సంఘీభావ ర్యాలీలో సిపిఐ జాతీయ నాయకులు అజీజ్ పాషా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకనపల్లి వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు మధు జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఖమర్, కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ హుస్సేన్, జమాతే ఇస్లామిక్ నాయకులు



# దండకారణ్యంలో అమరవీరుల వారోత్సవాలు

వారోత్సవాలు ఘనంగా నిర్వహించాం
వీడియో విడుదల

**చర్ల, ఆగష్టు 7, (ప్రభాతవార్త)** అమరవీరుల సంస్మరణ వారోత్స వాలు దండకారణ్యంలో మావోయిస్టు లు ఘనంగా నిర్వహించారు. అందుకు సంభంధించిన వీడియోలు ఫొటోలు పత్రికలకు విడుదల చేశారు. జులై 28 నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టు సంస్కరణ వారోత్స వాలను ఘనంగా నిర్వహించాలని పిలుపు

# అంటు మామిడి.. లాభాల సాగు

- కూసుమంచి కేంద్రంగా అంటు మామిడి సాగు
- చిన్న, సన్నకారు రైతులు ఏడాదంతా బిజీబిజీ..
- మండలంలో అధికమొత్తంలో మొక్కలపెంపకం
- తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి
- ఒక్కో మొక్కపై రూ.15ల పైచిలుకు పెట్టుబడి
- అమ్మబోయేనాటికి మొక్క రూ.25లు ఆ పైన..
- అనుకూలించకపోతే నష్టపోయే ప్రమాదం..
- కంటికిరెప్పలా కాపాడాలంటున్న రైతులు
- ప్రభుత్వం నుంచి సహకారం ఉండాలంటున్న పెంపకందారులు

**కూసుమంచి, ఆగస్టు 7 (ప్రభాతవార్త) :** ఒకే చెట్టుకు అనేక రకాల మామిడి కాయలను కాయించడం ఒక్క మామిడి చెట్టుకే సాధ్యం. ఇంటిలోని పెరడులో పెంచే చెట్టుకు ఈ విధంగా ఒకే చెట్టుకు అనేక రకాల మామిడి కాయలను కాయిస్తే అన్ని రకాలను తిన్నట్టు ఉంటుంది. 'ట్రీ టాప్ గ్రాఫ్టింగ్' ద్వారానే ఇది సాధ్యం. ఇలా అంటు మామిడి మొక్కల సాగు కూసుమంచి మండలంలో విస్తృతంగా కొనసాగుతుంది. ఈ అంటుమామిడి



## పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్దోన్మాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

జైనుల్ పాషా, మహమ్మద్ ఇలియాస్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, పాలస్తీనా సంఘీభావ కమిటీ నాయకులు రవి మారుత్, కాకి భాస్కర్, మువ్వ శ్రీనివాస్, ఐవి రమణారావు, దేవిరెడ్డి విజయ్, బండారు రమేష్, మనోహర్ రాజు, డాక్టర్స్ ఎం.ఎఫ్ గోపీనాథ్, రవీంద్రనాథ్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న ఈ దాడుల మూలంగా గాజాలో ప్రజలకు నీరు,ఆహారం, మందులు, నిత్యావసర, సరుకులు, విద్యుత్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. చదువుకోవడానికి పాఠశాలలు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఆసుపత్రులను ప్రజలకు అందకుండా ధ్వంసం చేస్తున్నారు. ఇప్పటికీ గాజాలోని 20 లక్షల మంది ప్రజలు దుర్భిద్య మైన జీవనం గడుపుతున్నారు. వేలాదిమంది ప్రజలు, పసిపిల్లలు, మహిళలు, వృద్ధులు మరణించారని, అక్కడి ప్రజలకు ఆహారం అందించకుండా ఇజ్రాయిల్ ఆంక్షలు విధించి బాంబులతో రాకెట్ దాడులు చేస్తూ ఉండడం వలన ఆహారం అందకపోవడం వల్ల తమ ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. అక్కడి ప్రజలు నిరంతరం ఆక్రమణలు, ఆంక్షలు, దాడులను ఎదుర్కొంటున్నారు. గాజాకు పేరుకు స్వేచ్ఛ ఇచ్చినట్లు ఇచ్చి భూమి సముద్రం గగనతలంపై లెక్కలేనన్ని ఆంక్షలు విధించి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పాలస్తీనా ప్రజలకు మద్దతుగా ఈ ర్యాలీలో న్యాయవాదులు తిరుమలరావు, శేషగిరి, విప్లవ కుమార్, సుగుణరావు, జక్కంపూడి నాగేశ్వ రరా వు, లక్ష్మీనారాయణ విద్యార్థి సంఘాల నాయ కులు రామకృష్ణ, ప్రవీణ్, వెంకటేష్ మస్తాన్ సురేష్, యువజన సంఘాల నాయకులు బషీర్, రామకృష్ణ, రాకేష్, రమేష్, మహిళా సంఘం నాయకులు బండి పద్మ, పోటు కళావతి, రూనీస్, లక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఏను గు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, ఖదీర్, సయ్య ద్ కాశ్మీ, జలాలుద్దీన్ కాశ్మీ, ప్రసేన్, సీతారాం, అశోక్ తో పాటు వేలాది మంది విద్యార్థులు ప్రజలు ప్రజాస్వామి కవాదులు, మేధావులు, కవులు, కళాకారులు, ఉపాధ్యా యులు, ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల, కళాశాల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షునికి పరామర్శ

*నల్లబెల్లి, ఆగష్టు 7, ప్రభాతవార్త*



ముచింపుల్ల తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు సదర్ లాల్ బుధవారం నల్లబెల్లి క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హనుమకొండలోని చక్రవర్తి హాస్పిటల్‌లో అడ్మిట్ కాగా గురువారం ఆయనను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా.బానోతు సారంగపాణి పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ ఉప సర్పంచ్ గుగులోతు రాజు నాయక్, గుగులోత్ రవీందర్, గ్రామ పార్టీ నాయకులు పరామర్శించారు.

## అంటు మామిడి సాగు..లాభాలు బాగు..!!

**(మొదటి పేజీ తరువాయి..)**



గ్రాఫ్టింగ్ పుల్లలు తెస్తాం..తమ వ్యవసాయ క్షేత్రంలో పెరిగిన మొక్కలకు



మొక్కల సాగుతో లాభాలు కూడా అందుకు తగినట్లుగానే ఉంటాయని, ఆదమరిస్తే అదేరీతిలో నష్టాలు రావడానికి అవకాశం లేకపోలేదని కూసుమంచి మండలం, వాల్యాతండాకు చెందిన రైతు వద్యా శ్రీను తెలుపుతున్నాడు.. 15సంవత్స రాలుగా సాగు.. తాను గత 15సంవత్స రాలుగా మామిడి మొక్కలు అంటుకట్టి వాటిని వేరే ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలుపుతున్నాడు. తాను 'సవ్యశ్రీ శివవెంకట నర్సరీ' అనే పేరుతో నర్సరీ స్థాపించి తాను ఈ వ్యవసాయ,వ్యాపారం చేస్తున్నాన ంటున్నాడు. తాను బంగినపల్లి, మల్లిక, ఏసర్, హిమావతి, కొత్తపల్లి కొబ్బరి, పండరిమామిడి, సోనారేక, పునాస, తోతాపురి, నీలం, జలాలు, పెద్దరసాలు, చిన్నరసాలు ఇలా సుమారు 22నుంచి 25 రకాల చెట్లను తాను పెంచే మొక్కలకు అంటు కడుతున్నట్లు తెలుపుతు న్నాడు. సాగులో మెలకువలు అవసరం.. అంటుమామిడి మొక్కల సాగులో మెలకువలు అవసరం. మొక్కను పెంచాలంటే ముందుగా మామిడి టెంకలు నాణ్యమైన వాటిని ఎంచుకుంటాం. వీటిని తెలంగాణలో సిద్దిపేట నుంచి తీసుకువస్తాం. ఒకబస్తా టెంకల ధర రూ.3500 ఉంటుంది. వాటినుంచి నాణ్యమైన మొక్కలు 2000 వస్తాయి. టెంకలను నాణ్యమైనవాటిని ఎంచుకుని వాటిని కూలీలసహాయంతో సారవంతమైన మట్టిని ప్యాకెట్లలో నింపి వాటిలో టెంకలు విత్తుతాం..అలా మొక్క మొలచిన తరువాత 60నుంచి 70 రోజులలో మొక్కకు అంటు కట్టి, 7నెలల కాలం వయసు వచ్చినమొక్కలను విక్రయిస్తాం. ఈ ఏడు నెలలకాలంలో కూలీలతో మొక్కలను సంర క్షిస్తుంటాం. మెదక్ నుంచి గ్రాఫ్టింగ్ పుల్లలు తెస్తాం..తమ వ్యవసాయ క్షేత్రంలో పెరిగిన మొక్కలకు మెదక్ జిల్లానుంచి గ్రాఫ్టింగ్ పుల్లలు విడతల వారీగా, కూలీస సంఖ్యను బట్టి తీసుకుని వచ్చి అంటుకట్టే ప్రక్రియ పూర్తి చేస్తాం. ఈ మొక్కలు పెంచేందుకు మట్టినిల్వచేసే పాలిథిన్ కవర్లు క్వింటా ఒక్కటికి రూ.13వేలు పైచిలుకు చెల్లించి తెస్తే అందులో 18నుంచి 20వేల కవర్లు ఉంటాయి అలా ప్రస్తుతం తాను 3లక్షల మొక్కలు సాగుచేస్తున్నానని తెలిపాడు. ఒక్క చెట్టుకే కావలసిన రకాల కొమ్మలను అంటు కట్టి రకరకాల కాయలను కాయించవచ్చు. అని రైతు తెలుపుతున్నాడు.ప్రభుత్వం ఆదు కోవాలి..ఈ వ్యవసాయంలో లాభాలు రాకపోగా నష్టాలూ వస్తాయి... మొక్కలు కావాలని వచ్చే వ్యాపారులు ఒక్కోసారి లోడు ఎత్తినతరువాత డబ్బు చెల్లిస్తామని చెప్పి ఇవ్వకపోవడం, వాతావరణం అనుకూలిం చకపోవడం తదితర కారణాలచేత నష్టపోవచ్చు. ప్రభుత్వ పరంగా మొక్కలు పెంచే రైతులకు ప్రభుత్వం ఆసరాగా ఉండాలని ఈ సాగుచేసే రైతులందరి తరపున కోరుతున్నట్లు రైతు వద్యా శ్రీను కోరుతున్నాడు..

## విద్యార్థులను క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలి

*చెన్నారావుపేట, ఆగష్టు 7, ప్రభాతవార్త*



పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెరిగేలా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో బైరి సరళ అన్నారు. మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం చెన్నారావుపేట, నెక్కొండ మండలాల ఎస్‌జిఎఫ్ఐ జోనల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చదువులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు ఎన్నో అవకాశాలతో పాటు శారీరక, మానసిక ఉత్సాహం ఉంటుందన్నారు. ఇందుకు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడా రంగాన్ని బలోపేతం చేసేలా చూడాలన్నారు.

**-జోనల్ సెక్రటరిగా ఉప్పరపల్లి వ్యాయామ ఉపాధ్యాయులు....**

కాగా రెండు మండలాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ సెక్రటరిగా మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న ఎన్నికయ్యారు. కాగా నూతనంగా ఎన్నికైన సెక్రటరిని తోటి ఉపాధ్యాయులు అభినందించి సన్మానించారు. కాగా త్వరలో జరిగే జోనల్ స్థాయి క్రీడా పోటీలు విజయవంత అయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, బిక్షపతి, సతీష్, నర్సింహ, సుజాత, కమలమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## దండ కారణ్యంలో అమరవీరుల వారోత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

నిచ్చిన విషయం తెలిసిందే..వారోత్స వాలను ఎలాగైనా అడ్డుకోవాలని భద్రతా బలగాలు దండకారణ్యంలో అనువనువు గాలించారు.అయినా భద్రతా బలగాల నిఘాకు చిక్కకుండా వారోత్స వాలను విజయవంతం చెయ్యడంలో మావోయిస్టులు సఫలీకృతం అయ్యారు.మావోయిస్టు అగ్రనేత కేంద్రకమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు తోపాటు మరికొంత మంది అగ్రనేతలు పలువురు క్రిందిస్థాయి కేడర్ వివిధ ఎన్ కౌంటర్లలో మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి.మావోలపై పట్టు సాధించిన బలగాలు వారోత్స వాల కట్టడికి ప్రయత్నం చేసిన వారోత్స వాలు విజయవంతం చెయ్యడం అందుకు సంబంధించిన పోటోలు విడియోలు పత్రికలకు విడుదల చేసి సంచలనం కలిగించారు.

## నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం

*చెన్నారావుపేట, ఆగష్టు 7, ప్రభాతవార్త*



ఈ నెల 11న చేపట్టే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారులు అన్నారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి టాస్క్‌ఫోర్సు బృందం సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న ప్రోగ్రామ్ బాధ్యులు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 3 నుండి 19 సంవత్సరాలు వయసు కలిగిన వారందరికి ఆల్‌బెండజోల్ మాత్రలు వేయాల్సి ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో అందరు పాల్గొని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి ఆటంకం లేకుండా కార్యక్రమం నిర్వహించాలన్నారు. తహసీల్దార్ మహమ్మద్ అబిద్‌అలీ, ఎంపిడివో శ్రీవాణి, ఎంఈవో సరళ, వైద్యుడు, వినోద్‌కుమార్, సీహెచ్‌వో భద్రయ్యతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవం

*నర్సంపేట, ఆగష్టు 7, ప్రభాతవార్త*

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో డా. సంధ్య సమన్వయకర్తగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ చేనేతకు పుట్టినిల్లు తెలంగాణ అని చేనేత కుటీర పరిశ్రమగా అభివృద్ధి చెందిందని,చాలామందికి ఉపాధి అవకాశం గా ఉపయోగపడ్డదని మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల ప్రాబల్యాన్ని కోల్పోయిందని గతంలో అగ్గిపెట్టెలో పట్టే ఆరు అడుగుల చీరను నేసిన చరిత్ర మన తెలంగాణ వాళ్లదని ఆ కళను ఇంకా ప్రోత్స హించవలసిన అవసరం ఎంతో ఉందని విద్యార్థులు చేనేత వస్త్రాలను ఉపయోగించి చేనేత పరిశ్రమను చేదుడు వాదోడుగా ఉండాలని తెలియజేశారు. అర్థ శాస్త్రం విభాగాధిపతి డా.సంధ్య మాట్లాడుతూ హ్యాండ్లూమ్ రంగం భారత దేశాన్ని ఆర్థికంగా స్వావలంబిగా మార్చే శక్తి కలిగిన రంగం. ఇది కేవలం ఉపాధి కాకుండా, మన సంస్కృతి, చారిత్రక వారసత్వానికి నిలయం. మన దేశపు జీవనకళ, చారిత్రిక పునాదులు హ్యాండ్లూమ్ ద్వారా వ్యక్తమవుతున్నాయి.గ్రామీణులకు ఉపాధిని కల్పించే రెండవ అతిపెద్ద రంగం ఇదని గుర్తు చేశారు.స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్స హించడమే లక్ష్యంగా స్వదేశీ ఉద్యమం ప్రారంభమైం దని, ఆ కార్యక్రమాలకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్ణయించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్.కమలాకర్, శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.సత్యనారాయణ, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా.కే.సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకే రహీముద్దీన్, డా.ఎం.సోమయ్య, డా.ఎం.రాంబాబు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉద్యోగి దుర్మరణం





*కూసుమంచి, ఆగస్టు 7 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని పాలేరు అవుట్ ఫాల్ వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాలేరు రిజర్వాయర్ ప్రాంతంలో విధులు నిర్వర్తించే వర్క్ ఇన్ స్పెక్టర్ దుర్మరణం పాలైయ్యారు. ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు ఎన్ఎస్పీ కెనాల్ పై డ్యూటీలో ఉన్న వర్క్ ఇన్ స్పెక్టర్ బండ్ల హుస్సేన్ (57) సాయంత్రం సుమారు 4:25గంటల ప్రాంతంలో పాలేరు అవుట్ ఫాల్ నుంచి మోటార్ సైకిల్ పై పాలేరు వైపు వస్తుండగా పాలేరు రిజర్వాయర్ బ్రిడ్జీ మీదకు రాగానే హైదరాబాద్ పైపు నుంచి, ఖమ్మంవైపు వస్తున్న మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో హుస్సేన్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం, చెన్నూరుగూడెం గ్రామ నివాసి అయిన హుస్సేన్ కుమారుడు బండ్ల అనీల్ నాయుడు ఆర్టీసీ డ్రైవర్ మితిమీరిన వేగంతో, అజాగ్రత్తగా బస్సు నడపడం తోనే తన తండ్రి చనిపోయాడని, ఈ ఘటనపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

### మండలానికి చెందిన హైకోర్టు న్యాయవాది మృతి

*కారేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త*



హైకోర్టులో పనిచేస్తున్న సింగరేణి మండలానికి చెందిన న్యాయవాది పరస అనంత నాగేశ్వరరావు(45) గురువారం హైకోర్టు ప్రాంగణంలో గుండెపోటుతో మృతి చెందాడు. సింగరేణి మండలం గేటు కారేపల్లి గ్రామానికి చెందిన పి అనంత నాగేశ్వరరావు హైకోర్టులో న్యాయ వాదిగా పనిచేస్తున్నారు కోర్టులో కేసుల పరిశీలన గురించి విచారిస్తుం డగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కోర్టు ప్రాంగణంలోనే కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన సంబంధిత లాయర్లు వైద్య చికిత్స నిమిత్తం తరలించాలని ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందాడు. ఉన్నత కుటుంబంలో జన్మించిన తర్వాత పరిస్థితుల ప్రభావంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న క్రమంలో చేసుకున్న నాగేశ్వరరావు స్వతహాగా పార్ట్ టైం ఉద్యోగం చేసుకుంటూ లాయర్ పట్టా చేపట్టాడు. సీనియర్ లాయర్ దగ్గర పనిచేసి ప్రాక్టీస్ ప్రారంభించారు. అంచలంచలుగా ఎదుగుతూ ప్రభుత్వ రెవిన్యూ లాయర్ గా హైకోర్టులో మూడు సంవత్సరాలు పనిచే శారు. ఈ ప్రాంతంలో న్యాయవాదిగా మంచి పేరు తెచ్చుకున్న నాగేశ్వరరావు చనిపోయాడు అని తెలియగానే గేటు కారేపల్లి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఆయన ఆత్మకు శాంతి కలగాలని గ్రామసు లు కోరుతున్నారు. నాగేశ్వరరావుకు తల్లి భార్య తమ్ముడు కొడుకు కూతురు ఉన్నారు.

## శిరిడి సాయిబాబా మందిరంలో వరలక్ష్మీ వ్రతం వేడుకలు

*కామేపల్లి, ఆగస్టు 7 ప్రభాత వార్త:*

కామేపల్లి శిరిడి సాయిబాబా మందిరంలో వరలక్ష్మీ ్మ వ్రతం వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కుంకుమార్చన,పూజలు, ప్రత్యేక కథను నిర్వహిస్తు న్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర నాగార్జున్,పూజారి మొండ్రు పుల్లయ్య గురువారం తెలిపారు.మహిళలు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*కామేపల్లి,ఆగష్టు 7 ప్రభాత వార్త:*

కామేపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల,వసతి గృహంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ శిరీష,వైద్య సిబ్బంది బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందు లు పంపిణీ చేశారు.రక్తహీన త,వ్యక్తిగత పరిశుభ్రత,పరిస రాల పరిశుభ్రత,సురక్షి తమైన మంచినీరు,కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా తలుపులు,కిటికీలు,జాలీలు ఏర్పాటు చేయుట,తాజా పదార్థాలు తీసుకోవా లని కోరారు.ఆహార పదార్థాలపై ఈగలు,దోమలు వాల్ల కుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగుపరచాలని హాస్టల్ వార్డెన్ ను కోరారు.ఈ కార్యక్ర మంలో హెచ్ఇఓ కే.వెంకటే శ్వర్లు,హెల్త్ సూపర్వైజర్ రాధాకృష్ణ,ఏఎన్ఎం లు వెంకటరమణ,ఉష,హాస్టల్ వార్డెన్ స్వర్ణలత,అశ్విని స్టాఫ్

## భూ భారతిలో సర్వేయర్ల పాత్రే కీలకం - తహశీల్దార్ వి. సురేష్‌కుమార్



*తల్లాడ, ఆగస్టు 07, ప్రభాతవార్త*

భూ భారతిలో సర్వేయర్ల పాత్రే కీలకం కానుందని తహశీల్దార్ వి. సురేష్‌కుమార్ అన్నారు. గురువారం తల్లాడ మండలానికి 21 మంది లైసెన్సు సర్వేయర్లు జాయిన్ కాగా, వారినుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో దానిలో సర్వేయర్ల పాత్ర ప్రముఖం కానుందని, సర్వేయర్లు గ్రామాల్లో అవగాహన పెంపొందించుకుని, సర్వేయర్ వృత్తికి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఎం. భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీనివాసరావు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



*తల్లాడ, ఆగస్టు 07, ప్రభాతవార్త*

కళ్యాణపు శ్రీనివాసరావు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. గురువారం దశదిన కర్మ కావడంతో దయానంద్ ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అడపా అనిల్ చౌదరి, దగ్గుల రఘుపతిరెడ్డి, కొమ్మినేని ప్రభాకర్‌రావు, కొమ్మినేని విద్యాసాగర్, గణేశుల రవి, శీలం కోటారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, కళ్యాణపు కృష్ణయ్య, గోగుల వెంకటేశ్వరరావు, మీర్జా మైబు, చింటు, బండి దాసు, నల్లజాల వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకులు సంతాపం...

కళ్యాణపు శ్రీనివాసరావు చిత్రపటానికిమాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, తూము శ్రీనివాస రావు,మువ్వామురళీ,కేతినేనిచలపతిరావు,జీవీఆర్ నివాళులర్పించారు.

### పిల్లలచే అక్షరాలు దిద్దించిన అధికారులు



*తల్లాడ, ఆగస్టు 07, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లావరం రైతు వేదికలో అంగన్‌వాడీ పిల్లలచే అధికారులు సామూహిక అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా సిపిడిఓ నిర్మలా జ్యోతి, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, వైద్యాధికారి శ్రీకాంత్, సూపర్‌వైజర్లు సత్యావతి, రోజా కుమారి, పంచాయతీ కార్యదర్శి షేక్ సిద్దిఖ్ మియా పిల్లల చేత సామూహికంగా దిద్దే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా పిల్లలు ప్రాథమిక దశ నుండే పటిష్టంగా ఉండటానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా తల్లులకు శ్రీమంతాలు చేయడం జరుగుతుందని, తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు సిడిపిఓ తెలిపారు.

### దివ్యాంగ ఉద్యోగులకు జీవో 34 తో ఊరట

*కామేపల్లి,ఆగష్టు 7 ప్రభాతవా ర్త :*

అంగవైకల్యంతో ఉద్యోగా లు చేస్తున్న దివ్యాంగులకు ప్రజా పాలన ప్రభుత్వం అండ గా నిలుస్తూ జీవో 34 ను విడుదల చేయటం హర్షనీయ మని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సపావట్ కిషన్ నాయక్ గురువారం పేర్కొన్నారు. .70 శాతం కు మించి అంగవైకల్యంతో ఉద్యోగాలు చేస్తున్న వారు స్వయంగా కోరుకుంటే తప్ప లాంగ్ స్టాండ్ అయినా కూడా బదిలీ చేయరని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు.

*పినపాక,ప్రభాత వార్త,ఆగష్టు 7.*



అక్రమంగా నాటు సారా తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు అరెస్టు గురువారం అరెస్టు చేశారు.మండలంలో చోటుచేసుకుంది.ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దుగ్నేపల్లి గ్రామంలో వాహన తనిఖీలు నిర్వహించుచుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో గమనించి,అతనిని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద 06 లీటర్ల నాటు సారా పట్టుబడిందన్నారు. అతనిని విచారించగా దుగినేపల్లి గ్రామానికి చెందిన బోడ సురేష్ అని తెలిసింది అన్నారు. పట్టుబడిన వ్యక్తినిఅదుపులోకి తీసుకొని నాటు సారాతోపాటు రవాణా కి ఉపయోగించిన ద్విచక్ర వాహనంని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చేసినా, విక్రయించిన, నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక అమ్మినా, సరఫరా చేసినా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారుతనిఖీలలో ఎస్సై కిషోర్ బాబు,హెడ్ కానిస్టేబుల్ అష్రఫ్ అలీ,కానిస్టేబుల్ లు శ్రీను,ప్రసన్న కుమార్ లు పాల్గొన్నారు.

### మంత్రాలతో అమ్మాయిని చంపాడనే వ్యక్తిని చంపిన వైనం

#### పరారీలో ఉన్న నిందితులు గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

*ఆళ్లపల్లి 07 ఆగస్టు ప్రభాతవార్త:*



అమ్మాయిని మంత్రాలు చేసి చంపాడని నేపథ్యంతో వ్యక్తిని కర్రలతో కొట్టి చంపిన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు స్థానిక ఎస్సై సోమేశ్వర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని భూసురాయి గొత్తి కోయ గ్రామంలో పొడియం గంగి 15 సంవత్సరాలు అమ్మాయి గత కొంతకాలంగా కామెర్ల వ్యాధితో ఇబ్బందులు పడుతూ బుధవారం మృతి చెందడంతో అదే గ్రామానికి చెందిన మడకం వీడ అలియాస్ రాజు అనే వ్యక్తి 15 సంవత్సరాల యువతిని మంత్రాలతో చంపాడనే నేపథ్యంతో పొడియం గంగి బంధువులు మడవి రాజు మొక్కటి చిన్న సోమయ్య వెంకటేశ్వర్లు భీమయ్య వజ్జ గంగ అని ఆరుగురు వ్యక్తులు అదే రాత్రి మఠకం వీడ అలియాస్ రాజు(35) ను అతికిరాతంగా కర్రలతో కొట్టి చంపారని అన్నారు. మృతి చెందిన వ్యక్తి చెల్లి బావ ఫిర్యాదు మేరకు బూసురాయి గ్రామంలో సంఘటన స్థలాన్ని పరిశీలించామని నిందితులు పరారీలో ఉన్నారని చనిపోయిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని నిందితులపై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు.

### పోలీసుల అదుపులో ఐదుగురు వ్యక్తులు

*దమ్మపేట రూరల్ ఆగస్టు 7 ప్రభాతవార్త*

గండులోపల్లి బైపాస్ రోడ్డు శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు గురువారం అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ : 2,800 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి అని తెలిపారు.

### టేకుల తండాలో పశువులకు టీకాలు

*కామేపల్లి,ఆగష్టు 7 ప్రభాతవా ర్త :*

కామేపల్లి మండలం టేకుల తండా గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు.మండల పశువైద్యాధికారి డాక్టర్ జి. నాగులు ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించి దూడలకు ముద్ద చర్మ వ్యాధి టీకాలను వేశారు. అనారోగ్యానికి గురైన పశువు లకు చికిత్సలు చేశారు. అనంతరం రైతులకు డాక్టర్ జి. నాగులు పశువులకు వర్షాకా లంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధుల నివారణ చర్యలను వివరించారు. పశువులకు పశుగ్రాసం కొరత లేకుండా సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రైతులు వినియోగిం చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది శిరీష, వంశీ, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై సమావేశం



*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

లక్ష్మీదేవిపల్లి మండల పరిధి రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం పై మండల స్థాయి అధికారుల సహకార సమావేశం వైద్యాధికారి డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పలు విషయాల పై వైద్యాధికారి హరీష్ అవగాహన కల్పించడం జరిగింది. ఈ నెల 11వ తేదీన ఈ కార్యక్రమం దేశం మొత్తంలో నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా స్కూల్ టీచర్స్‌కు, అంగన్వాడీ సూపర్ వైజర్స్‌కు ప్రైవేట్ స్కూల్ / కళాశాలల సిబ్బందికి కొన్ని సూచనలు చేశారన్నారు. 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండాజోలు టాబ్లెట్స్ వేయవలెను. 1 నుండి 2 సంవత్సరాల వారికి సగం టాబ్లెట్ పిండి చేసి నీళ్లలో కలిపి తాగించవలెను 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల పిల్లలకు పూర్తి టాబ్లెట్ నలిపి మింగించాలి 6 సం నుండి 19 సంవత్సరాల పిల్లలకు పూర్తి టాబ్లెట్ నమిలి మింగమని చెప్పాలి ప్రతి ఒక విద్యార్థికి క్లాస్ టీచర్ మాత్రమే టాబ్లెట్ ఆల్బెండజోలు 400 ఎంజీ వేయవలెను భోజనం చేసిన తరువాత మాత్రమే ఈ టాబ్లెట్ వేయవలెను టాబ్లెట్‌ను విద్యార్థి నమిలి మింగిన తరువాత మంచి నీళ్లు తాగమని తెలియజేయవలెను శుభ్రమైన మంచినీళ్లు స్కూల్ లో ఏర్పాటు చేయవలెను జ్వరం, విరోచనాలు వంటి ఆరోగ్య సమస్యలు ఉంటే అటువంటి విద్యార్థులకు ఈ నెల 18వ తేదీన నాడు టాబ్లెట్స్ వేయవలెను 11వ తేదీన టాబ్లెట్స్ వేసిన మొత్తం పిల్లల వివరాలు సంబంధిత ఆరోగ్య / ఆశా కార్యకర్త కు తెలియజేయవలెను ఈ యొక్క మండల స్థాయి సమావేశం నకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల తో పాటు లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారి అంకుబాబు, సీహెచ్‌వో, డీపీఎంవో, హెచ్‌ఈవో, డీటీ, ఎంఆర్ఐ, పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ప్రైవేట్ స్కూల్స్ / కళాశాలల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నల్లబ్యాడ్జీలతో నిరసన

### - ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్



*రుద్రంపూర్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలోని 11 ఏరియాలలో వివిధ సమస్యల పై అధినాయకత్వం పిలుపుమేరకు మైన్స్, ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్‌సింగరేణి సంస్థలోని 11 ఏరియాలలో సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పై ఐఎన్టి యుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ సూచన మేరకు, సత్తుపల్లి లోని జే.వి.ఆర్,ఓపెన్ కాస్ట్,కిష్టారం ఓపెన్ కాస్ట్, సత్తుపల్లి,సి.హెచ్.పి, పి.వి.కే,5 షాఫ్ట్ మైన్,జీ.కే,ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలు ఏరియా వర్క్ షాప్,ఆర్.సి.హెచ్.పి, సివిల్, ఎస్.ఎన్.పి.సి, జి.వి.టి.సి, జి.ఎం ఆఫీస్, మైన్స్ రెస్క్యూ స్టేషన్,తో సహా ఏరియా లో ఉన్న ఆల్ హెచ్.ఓ.డి,లకు డిమాండ్లతో పొందుపరిచిన మెమొరండం ఐఎన్టియుసి సెంట్రల్, బ్రాంచ్, ఫిట్ కార్యదర్శి,ఆల్ కమిటీ మెంబర్స్, కార్యకర్తలు,ఉద్యోగులందరూ కలిసి మెమొరండం ఇవ్వడం జరిగింది. అలాగే ప్రతి ఉద్యోగి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది, పి.వి.కే,5 షాఫ్ట్ లో జరిగిన కార్యక్రమంలో రజాక్, మాట్లాడుతూ... 11 ఏరియాలలో కార్మికులకున్న సమస్యలను 15 డిమాండ్స్, మెమొరండంలో పొందుపరిచి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ లకు ఇవ్వడం జరిగింది, అలాగే స్థానికంగా ఉద్యోగులకు ఉన్న సమస్యలను కూడా డిమాండ్స్ లో పొందుపరచడం జరిగింది, ముఖ్యంగా కారుణ్య నియామకాలు ప్రతినెల నిర్వహించాలి, సొంత ఇంటి పథకం కలను, నెరవేర్చేలా తగు చర్యలు తీసుకోవాలి, ఇన్కమ్ టాక్స్ మూడు నుండి నాలుగు నెలల జీతం ఇన్కమ్ టాక్స్ కట్టడంలోనే సరిపోతుంది, పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలి, భూగర్భ గనులు మూతపడే అవకాశం ఉన్నందున రానున్న రోజులలో కొత్త బొగ్గు బావులని సింగరేణి సంస్థతోనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూటిక రాజేశ్వరరావు, ట్రెజరర్ భీముడు, సెంట్రల్ మరియు బ్రాంచ్ సెక్రటరీలు మేంగాని అశోక్, తీగల క్రాంతి కుమార్,కాసర్ల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, విప్లవ్,ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎన్.రామారావు,గోపు కుమారస్వామి,ఎండి సత్తార్ పాష,ఈ.మోహన్ రెడ్డి,జి.బాలాజీ, పి. నాగేశ్వరరావు, కే.నట్రాజ్, డి.శంకర్ బాబు, మల్లికార్జున్, సిహెచ్ సాగర్, కిషోర్,బొద్దుల రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘవిర ఐమన్స్, బొజ్జ వెంకటస్వామి, కృష్ణ, సాగర్, చందులాల్, జయరాజ్,ఉమేష్, కే కుమార్, జయరాం, హనోక్ రాజ్, రమేష్, వీరభద్రం, సీతారాముడు, త్రిపాటి, భాను కమల్, విజయ్, లెనిన్ బాబు, ప్రసాద్, ఉమర్, కిషోర్, కృష్ణ, నాగుల శంకర్, సంపత్, కే నాగేశ్వరరావు, నజీర్, నవీన్, అన్వర్, హమీద్, వెంకట్ స్వామి, రాజశేఖర్, రెడ్డి, ఈశ్వర్, కాజా పాషా, కొప్పుల కుమార్, సలీం, సందీప్, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, డీలర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

## కారుణ్య నియామకాల కొరకు ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్



*రుద్రంపూర్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా జి.యం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు పద్మావతి ఖని మైన్ ఏరియా వర్క్ షాప్ విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన/ మరణించిన ఉద్యోగుల వారసులు 08 (ఎనిమిది) మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. పద్మావతి ఖని ఏజెంట్ కార్యాలయంలో ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్ వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో నిర్వహించి అన్నివివరాలు నమోదు చేసి కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి కంపెనీ నియమ నిబంధనలు అనుసరించి వారికి నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, డి.జి.యం. (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డిజిఎం (ఈ ఎం), ఏరియా వర్క్ షాప్ టి. శ్రీకాంత్, పద్మావతి ఖని మైన్ మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యాంప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, పద్మావతి ఖని సంక్షేమ అధికారి ఎం.డి. షకీల్ సంబంధిత క్లర్క్ అల్లి.విల్సన్, కొత్తపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్సులను పరిశీలించిన డీఎంహెచ్‌వో



*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ని108 అంబులెన్సులను జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి ఎస్.జయలక్ష్మి జిల్లాలోని చుంచుపల్లి మండలంలోని అంబులెన్సులను తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని పరికరాలను, వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో భాగంగా ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, జిల్లా సమన్వయకర్త ప్రణయ్ కుమార్. వైద్య సిబ్బంది అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిస్వార్థ రాజకీయనాయకున్ని కోల్పోయాం

### - మాజీ ఎంపీటీసీ మందపాటి రాజు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 07 :*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు ఓనిస్వార్థమైన రాజకీయనాయకున్ని కోల్పోయిందని, సీపీఐ నేత, జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ అయోధ్య మృతిపట్ల మణుగూరు మండల మాజీ జడ్పీటీసీ మందపాటి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంలో ఆయన కీలకపాత్ర పోషించారని, అసంఘటిత కార్మిక సంఘ వేతనాలపై ఆయన చేసిన పోరాటం ఈ ప్రాంతం ఎన్నటికీ మర్చిపోదని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరులో 1/70 చట్ట సవరణ కోసం జరిగిన పోరాటంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న అయోధ్య ప్రతిఒక్కరి హృదయాల్లో మంచిస్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. సీపీఐ పార్టీకి ఆయన మృతి తీరనిలోటని తెలిపారు.

## కార్మికవాడల్లో శానిసేటషన్ పనులు చేపట్టాలి

### - టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 07 :*



ఇటీవల కురిసిన భారీవర్షాల మూలంగా దోమలు వృద్ధిచెంది ఏరియాలోని కార్మికవాడల్లో కార్మికుల కుటుంబసభ్యులు విషజ్వరాల భారిన పడుతున్నారని, ఈ తీవ్రత మరింత పెరగకుండా దోమల నివారణ కోసం ఫాగింగ్, బ్లీచింగ్ పనులు వెంటనే చేపట్టాలని ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు యాజమాన్యాన్ని కోరారు. గురువారం ఒక ప్రకటనలో నాగెల్లి వెంకటేశ్వర్లు కార్మికుల ఆరోగ్య, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న సింగరేణి యాజమాన్యం కార్మిక కాలనీల్లో శానిటేషన్‌పై ప్రత్యేకశ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సింగరేణి చైర్మన్‌అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో అమలుజరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో శానిటేషన్‌కు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

## కామ్రేడ్ అయోధ్య మరణం పార్టీకి తీరని లోటు: దండు

*సత్తుపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త :*

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కామ్రేడ్ బొల్లోజు అయోధ్య మరణం భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటు అని ఆయన చూపిన మార్గంలో నడవడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళులు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు. కామ్రేడ్ బొల్లోజు అయోధ్య మరణానికి గురువారంసంతాపం తెలియజేస్తూ సత్తుపల్లిలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ బూర్గంపాడు పాత నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న పినపాక నియోజకవర్గం లో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కామ్రేడ్ అయోధ్య పాత్ర ఎంత ఉందని క్రమశిక్షణ గల కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా గ్రామ శాఖ కార్యదర్శి నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎదిగి ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి బీజేల్ వేసిన మహానుడు కామ్రేడ్ అయోధ్యని అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా ఉమ్మడి కామన్ జిల్లా మొత్తానికి తన సేవలను పార్టీ ఉద్యమానికి పార్టీ పోరాటాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలబడి పోరాడారని దండు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి టౌన్ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య సిపిఐ మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం మహిళా సమైక్య సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ ఎస్కే రంజాన్ బి రాజశేఖర్ పద్మ లక్ష్మీ వెంకటేశ్వరరావు ప్రసాద్ ఆశ బాజీబీ చారి తదితరులు పాల్గొన్నారు



# సింగరేణి సీపీఆర్వోకు జాతీయ స్థాయి ఉత్తమ పీఆర్ మేనేజర్ పురస్కారం

## - సీపీఆర్వో సుభానిని అభినందించిన సింగరేణి సీఎండీ

కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం సుభాని ప్రతిష్టాత్మక డాక్టర్ సి. వి నరసింహారెడ్డి పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్ - 2025 పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ హాల్ లో జరిగిన నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఎడ్యుకేషన్ డే ఉత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి ఈ అవార్డును ఎస్.డి.ఎం.సుభాని కి ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజమ్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (నిథమ్) డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ, పిఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అజిత్ పాఠక్, పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ పత్రిక ఎడిటర్ వై. బాబ్జి, పిఆర్ఎస్ఐ హైదరాబాద్ ఛాప్టర్ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థలోని 12 ఏరియాలలో ప్రజా సంబంధాలను పటిష్టంగా నిర్వహిస్తూ, సంస్థ లక్ష్యాలను అనుగుణంగా పనిచేస్తూ కార్మికులను చైతన్యపరచడంలో, సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావడంలో ఎస్.డి.ఎం సుభాని సీపీఆర్వో హోదాలో తమదైన పాత్రను పోషించారని కొనియాడారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ మాధ్యమాలైన కరపత్రాలు, పోస్టర్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్, వారం వారం సింగరేణి స్రవంతి వంటి అనేక కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తూ ద్విముఖ కమ్యూనికేషన్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సీపీఆర్వో




ఎస్.డి.ఎం సుభానికి బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశంలో బొగ్గు పరిశ్రమల్లో సింగరేణి సంస్థ ప్రజా సంబంధాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని, ప్రజా సంబంధాల విభాగంలో గల అన్ని రకాల మాధ్యమాలను సింగరేణి పబ్లిక్ రిలేషన్స్ శాఖ సమర్థంగా వినియోగిస్తూ వస్తోందని నిర్వాహకులు కొనియాడారు.

### - సీఎండీ ఎన్. బలరామ్ అభినందనలు...



ఎస్‌డిఎం సుభానికి జాతీయ స్థాయిలో ఉత్తమ పిఆర్ మేనేజర్ అవార్డు రావడం పట్ల సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తన అభినందనలు తెలిపారు. ఇది సింగరేణిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కార్మికులకే కాకుండా ప్రజలకు తెలియజేయడంలో సింగరేణి ప్రజా సంబంధాల శాఖ చేస్తున్న కృషికి లభించిన గుర్తింపు అని ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయికి సింగరేణిని తీసుకెళ్లాలన్న లక్ష్యాలను అనుగుణంగా కార్మికులను సన్నద్ధం చేయడంలో ప్రజా సంబంధాల విభాగం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ర్యాలీ వాయిదా

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:




బహుజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించి తలపెట్టిన ర్యాలీ అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడం జరిగిందని ప్రోగ్రాం నిర్వాహకులు తాండ్ర వెంకటేశ్వర్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ... స్వాతంత్రం వచ్చిన నాటి నుండి బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉందని ఈసారి బీసీ ఉద్యమం కొత్త అధ్యాయానికి నాంది పలకబోతుందని అందులో భాగంగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మానవతావాదులు అందరితో కలిసి ఉద్యమం చేపడుతున్నామని, తదుపరి కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంతోటి పాల్, మాజీ కౌన్సిలర్లలు పల్లపు లక్ష్మణ్, అంబుల వేణు, మాజీ కో ఆప్షన్ నెంబర్ దూడల బుచ్చయ్య, టీజేఏసీ నాయకులు మల్లెల రామనాథం, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు అంకినీడు ప్రసాద్, బీసీ నాయకులు కాసోజు రామాచారి, శ్రీపాద సత్యనారాయణ, సామాజిక ఉద్యమకారులు సైమన్, చర్మకారుల సంఘం వ్యవస్థాపకులు చదలవాడ సూరి, దూడపాక శివ ,మధు, మైనారిటీ నాయకులు ఖాజా, పల్లపు సాగర్, అక్కిరెడ్డి సురేష్, ఎండ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ఉద్యమమే ఉల్లాస్...

## - జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మీ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:

జిల్లాలో ఉల్లాస్ - అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ సొసైటీ (ఉల్లాస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్ కొత్తగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో నాగలక్ష్మి మాట్లాడుతూ... ఉల్లాస్ అనే కార్యక్రమం ప్రధానంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మారుస్తూ వారికి నిరంతర విద్య అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని, ఇది వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు సమాజ సమగ్రాబివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న సామాజిక ఉద్యమం అని అన్నారు. నిరలక్షరాస్యతను తొలగించడం కేవలం విద్యా ప్రధాన కార్యక్రమం మాత్రమే కాదు, ఇది వ్యక్తులతో ఆత్మ విశ్వాసాన్ని నింపి సమాజాన్ని సమానత్వ ఆటలో నడిపించే శక్తివంతమైన సాధనం అని అన్నారు. జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ అనీల్‌కుమార్ మాట్లాడుతూ... ఈ శిక్షణలో పొందిన జ్ఞానాన్ని మండలాల స్థాయిలో అమలు చేసి ప్రతీ నిరక్షరాస్యుని విద్యార్థిగా తీర్చిదిద్దాలని, అక్షరాస్యతతో



వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబ సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. కోర్సు డైరెక్టర్ సైదులు మాట్లాడుతూ... ఉల్లాస్ కార్యక్రమాన్ని క్రియాశీలంగా అమలు చేయడమే మన లక్ష్యం ప్రతీ మండల రీసోర్స్ పర్సన్ తమ పరిధిలో ఉన్న నిరక్షరాస్యులను అక్షరాసునఉయలుగా మార్చే బాధ్యతను తనదిగా తీసుకొని స్వచ్ఛందంగా పాల్గొనే వలంటీర్ల వరకు ఈ కార్యక్రమం లక్ష్యం చేరే విధంగా చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మండల రీసోర్స్ పర్సన్లలో అవగాహన పెంపొందించి ఉల్లాస్ కార్యక్రమాన్ని బలంగా అమలు చేయడానికి కావాల్సిన నైపుణ్యాలను అందించగలిగినట్లు అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధించిన ఉల్లాస్ మాన్యువల్‌ను బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కో ఆర్డినేటర్లు సైదులు, సతీష్‌ఖుమార్, నాగరాజశేఖర్, అన్నామణి, పాపారావు, పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి...

## -బీసీ రిజర్వేషన్ ను 9వ షెడ్యూల్డ్ లో చేర్చాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి చట్టబద్ధత కల్పించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. గురువారం కొత్తగూడెం ఓల్డ్ బస్ డిపో నుంచి పోస్ట్ ఆఫీస్ అంబేడ్కర్ సెంటర్ వరకు బహుజన సంఘాల ఐక్యవేదిక నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు, కాసోజు రామాచారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి 9వ షెడ్యూల్డ్ లో చేర్చాలన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ ను సాధించేవరకు పోరాటం చేస్తామని చెప్పారు. ఈ ర్యాలీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# సివిల్ కాంట్రాక్టు వర్కర్లతో ఏబీకేఎంఎస్ సమావేశం

కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:

కొత్తగూడెంలో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో గురువారం రైటర్ బస్తి సివిల్ కాంట్రాక్ట్ వర్కర్లతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దొడ్డి నిర్మల అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం కొత్త కాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు నాలుగు దశలలో పోరాట కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, హై పవర్ కమిటీ వేతనాల అమలు, సామాజిక భద్రత, వైద్య సౌకర్యాలు, కుటుంబ సభ్యులకు వైద్యం, సెలవులు, నివాస అవసరాలకు క్వార్టర్లు వంటి అంశాలపై పోరాటం సాగుతోందని వివరించారు. ఈ హక్కుల సాధన కోసం కాంట్రాక్ట్ కార్మికులు భారీగా మద్దతు తెలపాలని, బిఎంఎస్ వంటి జాతీయ స్థాయి కార్మిక సంఘానికి సంపూర్ణ మద్దతు తెలపడం వల్లే ఈ ఉద్యమం విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. అలానే సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో 70 శాతం, కోల్ ఇండియాలో 80 శాతం ఉత్పత్తిలో కాంట్రాక్ట్ కార్మికుల కీలక పాత్ర ఉందని, ఈ నేపథ్యంలో వారి శ్రమను విస్మరించకుండా, దోపిడీకి వ్యతిరేకంగా బిఎంఎస్ చేపట్టిన పోరాటానికి అందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత బొగ్గు సంస్థలు వేల కోట్ల లాభాలు సంపాదిస్తున్నాయి కనుక, కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇనుపనూరి నాగేశ్వరరావు, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాస సామర్థ్యాల పెంపుదల లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి...

## - రాష్ట్ర పరిశీలకురాలు శ్రీమతి విజయలక్ష్మీబాయి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:



విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుదల లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని, దానికి అనుగుణంగా తగిన ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని రాష్ట్ర పరిశీలకురాలు ఎస్ఐఈటీ డైరెక్టర్ విజయలక్ష్మి భాయి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాలోని జూలూరుపాడు మండలంలోని ఉన్న కేజీబీవీ పాఠశాలను సందర్శించిన అనంతరం కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో యుడైస్ ప్లస్, అపార్ జనరేషన్, విద్యార్థుల మరి ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్, పిల్లల సామర్థ్యాల పెంపుదల, టెక్స్ట్ బుక్స్, యూనిఫార్మ్స్ పంపిణీ మొదలగు అంశాలపై జిల్లా ప్రగతిని విశ్లేషించి పెండింగ్లో ఉన్న అన్ని రకాల పనులను పదవ తేదీలోగా పూర్తి చేసి నివేదికలు పంపాలని ఆదేశించారు. అదేవిధంగా పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్నప్పుడు పాఠశాలలకు, వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు మంచి గుర్తింపు లభిస్తుంది కాబట్టి ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యా వ్యవస్థ పని చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ... డైరెక్టర్ సూచించిన అన్ని రకాల సూచనలను పరిగణలోకి తీసుకొని ఎటువంటి లోటుపాట్లు లేకుండా విద్యా వ్యవస్థను ముందుకు నడిపించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజశేఖర్, జె. అన్నమణి, ఎస్ కే సైదులు, ఎన్ సతీష్ కుమార్, వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ టౌన్, ఆగస్టు 7 – ప్రభాతవార్త:**



మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిలో గురువారం దేవస్థాన ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమలో దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఈ నెల 9వ తేదీన దేవాలయంలో ఛండీహోమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. హోమంలో పాల్గొనే భక్తులు పూర్తి వివరాలకు 6303408458 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 7 – ప్రభాతవార్త:**



ఈ నెల 9వ తేదీన లక్ష్మీదేవి పల్లిలోని ఎఫ్ సి ఐ గోడౌన్, ఎస్ ఆర్ అర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ వద్ద వేడుకల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆదివాసీ సంఘాల నేత పూనెమ్ శ్రీనివాస్ తెలిపారు. దినోత్సవ వేడుకలకు శుభాకాంక్షలు తెలుపుతూ భద్రాద్రిజిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఎఫ్ సి ఐ గోడం, ఎస్ ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదురుగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తొలుత ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యుల ఉపన్యాస సందేశ కార్యక్రమం జరుగుతుందిని వివరించారు. ఈకార్యక్రమం( ఏ ఈ డబ్ల్యూ సి ఏ) ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ, సాంస్క ృతిక సంఘం ఆర్థిక, హార్దిక సహాయ సహకారంతో జరుగుతున్నందున ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని ఆదివాసీ ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘాలు, అన్ని ఆదివాసీ ప్రజా సంఘాలు, యువజన, విద్యార్థి, మహిళ సంఘాలు, తాజా,మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ అనుబంధ సంఘాలు, ఆదివాసీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తన ప్రకటనలు కోరారు.

# నులిపురుగుల నివారణ దినోత్సవంపై మండల టాస్క్‌ఫోర్స్ కమిటీ అధికారుల సమావేశం

**చుంచుపల్లి, ఆగస్టు 7 – ప్రభాతవార్త:**



చుంచుపల్లి మండల టాస్క్ ఫోర్స్ కమిటీ అధికారుల సమావేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం చుంచుపల్లిలో ఎంపీడీవో సిహెచ్ సుభాషిని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో సిహెచ్ సుభాషిని మాట్లాడుతూ... జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం విజయవంతం చేయడం గురించి విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్యశాఖ, ఇతర లైన్ డిపార్ట్మెంట్‌లకు వివరించడం జరిగింది. అన్ని శాఖలవారు పరస్పర సమన్వయం సహకారంతో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెనగడప వైద్యాధికారిణి డాక్టర్ నేహా అంబ్రీన్ మాట్లాడుతూ... జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఈ నెల 11వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. కావున దీనిలో భాగంగా చుంచుపల్లి మండల పరిధిలోని అన్ని అంగన్వాడి పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలల్లో 1 నుంచి 19 సంవత్సరాల వయసుగల పిల్లలందరికీ తప్పకుండా ఆల్బెండజోల్ టాబ్లెట్స్ మింగించవలనని కోరడం జరిగింది. 1 నుండి 2 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ సగం వేయాలని, 2 నుంచి 3 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఒక టాబ్లెట్ పౌడర్ గా చేసి మాత్రమే మింగించాలని, మూడు నుండి 19 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలందరూ ఒక టాబ్లెట్ నమిలి మింగవలెనని సూచించుట సూచించుట జరిగింది. ఈ సమావేశంలో పీహెచ్‌సీ పెనగడప వైద్యాధికారి వెంకటేశ్వర్లు, చుంచుపల్లి హైస్కూల్ హెచ్ఎం బి.తబిత సంధ్యారాణి, మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి అంగన్వాడి సూపర్వైజర్ చంద్రకళ, సుజాతనగర్ పీహెచ్‌సీ నుండి హెల్త్ సూపర్వైజర్ బి. జానకి రామ్ హాజరైనారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

**చుంచుపల్లి, ఆగస్టు 7 – ప్రభాతవార్త:**




తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని సూపర్‌వైజర్ చంద్రకళ అన్నారు. తల్లిపాల వారోత్సవాలు పెనగడప సెక్టార్‌లోని అంబేద్కర్‌నగర్ సెంటర్‌లో నిర్వహించారు. తల్లిపాల విశిష్టత, ముర్రుపాల గురించి తల్లులకు తెలియజేశారు. వారితో కలిసి ర్యాలీ చేశారు. ల్లిపాలల్లో ఉండే అధికమైన బలం పిల్లలకు ఎలా చేకూరుతుందో తెలియజేశారు. తల్లిపాలే బిడ్డకు మొఆదటి టీకాలా పనిచేస్తుందని, తల్లిపాలు బిడ్డలకు పలు వ్యాధుల నుంచి రక్షిస్తుందని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, రమణ, పద్మ, జ్యోతి, రాధ, మణి, నీలిమ, రామలక్ష్మి, లక్ష్మినర్సమ్మ, భద్రమ్మ, నాగమణి, పోచమ్మ, భారతి, రమాదేవి, ప్రసన్న, ధనలక్ష్మి, అనూష, సరస్వతి, సునీత, కృపమ్మ, ఆయాలు, గర్బిణీలు, పిల్లలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - సింగరేణి సీఎండీని కలిసిన ఏఐటీయూసీ నేతలు

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 7 – ప్రభాతవార్త:**

హైదరాబాద్ లో సింగరేణి భవన్‌లో గురువారం ఉదయం సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం నీ కలిసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కొరిమి రాజకుమార్ అనంతరం పలు కార్మిక సమస్యలపై చర్చలు జరిపారు. దానిలో ప్రథమంగా సిఎండి, డైరెక్టర్ల స్ట్రక్చర్ సమావేశంలో ఒప్పుకున్న పలు కార్మికుల సమస్యలపై పదిహేను రోజుల్లో సర్క్యులర్లు యాజమాన్యం విడుదల చేస్తుంది అని తెలిపారు, దానిలో ప్రథమంగా మైనింగ్, ట్రేడ్స్ మెన్ ఉద్యోగులు మెడికల్ అన్ఫిట్ అయితే వారికి సర్ఫేస్‌లో సుటబుల్ జాబ్ ఇవ్వడానికి, ఈపి ఆపరేటర్లకు, డీ టూ సీ, సీ టూ బీ గ్రేడ్ వారికి వెకెన్సీస్‌తో సంబంధం లేకుండా ప్రమోషన్‌లు ఇవ్వడానికి, అదేవిధంగా మారుపేర్ల విషయంపై అడ్వకేట్ జనరల్ దగ్గర ఉన్నందున యాజమాన్యం మారు పేర్ల సమస్యని వెంటనే పరిష్కారం అయ్యేవిధంగా ప్రభుత్వంతో పాటు అడ్వకేట్ జనరల్‌ను సంప్రదించి సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం జరిగేవిధంగా చూడాలి అని కోరారు, అదేవిధంగా మొన్న జరిగిన మెడికల్ బోర్డులో 55 మంది బోర్డుకి హాజరు అవ్వగా ఐదుగురునీ మాత్రమే అన్ఫిట్ చేశారు అని వారికి మళ్ళీ మెడికల్ బోర్డు పెట్టాలి అని డిమాండ్ చేస్తూ మెమొరాండం అందించారు. దీనికి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సానుకూలంగా స్పందించారని అన్నారు.






# పాయకారియానంబైలులో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కేంద్ర బృందం సభ్యులు

**పాల్వంచ టౌన్, ఆగస్టు 7 – ప్రభాతవార్త:**



పాయకారియానం బైలు గ్రామపంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కేంద్ర బృందం సభ్యులు కె. జయంత్, ఎస్.రవిచంద్ర (రీసెర్చ్ ఇన్వెస్ట్ గ్రేటర్స్) పర్యటన జరిగింది. గ్రామ పంచాయతీలో ప్రభుత్వ కార్యాలయాలు, గుడి/ చర్చి, గ్రామంలో పారిశుద్ధం, చెత్త సేకరణ మరియు నిర్వహణ, మరుగుదొడ్ల వినియోగం, చేతుల పరిశుభ్రత, నీటి సంరక్షణ చర్యల లో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, ఎస్ బి ఎం కన్సల్టెంట్ రేవతి, ఎంపీఓ చెన్నకేశవరావు, ఏపీవో పోరండ్ల రంగా, గితి సైదులు, కార్యదర్శులు మధు, శ్రీనివాస్, బాబురావు, దేవ్ సింగ్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు ఎంతో శ్రేష్టం



**ములకలపల్లి, ఆగష్టు 7 ప్రభాతవార్త :** తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని దమ్మపేట సీడీపీవో హేమసత్య అన్నారు. గురువారం మండల పరిధిలోని పొగళ్లపల్లి సెక్టార్లో రాజుపేట రైతువేదికలో తల్లిపాలవారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎంపీడీవో సత్యనారాయణతో కలిసి సీడీపీవో మాట్లాడారు. పుట్టిన బిడ్డకు తల్లి ఇచ్చే పాలు అమృతం లాంటివని, ఆ బిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలు ఇస్తే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి ప్రతి గర్భిణికి మునగ మొక్కను అందించారు. అలాగే వారికి హెల్త్ సిబ్బందిచే ఆరోగ్యపరమైన టెస్టులు చేయించారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించి తల్లిపాల వారోత్సవ విశిష్టను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్ఞానసుందరి, హెల్త్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# గుడ్ షప్పర్డ్ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం

**ములకలపల్లి, ఆగష్టు 7 ప్రభాతవార్త :**




మండల కేంద్రమైన ములకలపల్లిలోని గుడషఫ్పర్డ్ సంస్థ సిస్టర్స్ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ప్రముఖ న్యాయవాది గడికె సంపత్ పాల్గొని ఆదివాసీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, హక్కులు సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిస్టర్స్ దీప్తి, ఉదయ రాజ్యం, సిబ్బంది సాగర్, సుజాత, సందీప్, బాలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూస్వాములకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం ఏంటి...

- నిరుపేదల పాలిట శాపంగా మారిన ప్రభుత్వ వైఖరి
- ఇందిరమ్మ పేరుతో కాంగ్రెస్ కమిటీలను రద్దు చెయ్యాలి...
- 10 ఎకరాల భూమీ వున్నవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటంపై మండి పాటు...
- అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలి..
- సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి డిమాండ్..



**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 7 :**

పదుల సంఖ్యలో భూములు ఉన్న భూస్వాములకు ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వటం ఏంటని ... పల్లెలో నిరుపేదలు, వికలాంగలు, వృద్ధులకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలో నాగులవంచ గ్రామంలో పంచాయతీ ఆఫీస్ ఎదురుగా ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ పేరుతో కాంగ్రెస్ కమిటీలను వెంటనే రద్దు చేయాలని, కమిటీలు ఏర్పాటు చేయడం వల్ల నిరుపేదలు వికలాంగులు వృద్ధులు అనేకమంది అర్హులైన వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు గ్రామాల్లో నిరుపేదలు ఇందిరమ్మ ఇల్లు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా ఇందిరమ్మ కమిటీలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని గ్రామాలలో 10 ఎకరాలు భూమున్న భూస్వామికి కూడా నాగులవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ నాయకులకి ఉందని అలా ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇల్లు తీసుకునే వ్యక్తి కాంగ్రెస్ నాయకుడు అయి ఉండాలి తప్ప రాజకీయాలకి అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం విఫలమైతుందని తెలిపారు. ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందుతాయని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు విక్రమార్క గ్రామాలలో ఏం జరుగుతుందో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాలలో నాయకత్వం ఇందిరమ్మ కమిటీలు కలిసి అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తుంటే కనీసం ఆరా తీయలేని నాయకులపై చర్యలు తీసుకోలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ రాష్ట ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి గ్రామాలలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వాలని ఆయన తెలిపారు కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆలస్యం రవి ,తోటకూరి వెంకట నరసయ్య గ్రామ శాఖ కార్యదర్శి కందరబోయిన కొండలరావు . రౌతు అప్పారావు ఏరదేశి గోపాలరావు బైరు రామయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




# అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటాం...

- రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి...
- రైతన్నలు అధైర్య పడాల్సిన అవసరం లేదు
- ఎరువుల దుకాణాలు తనిఖీలో జేడీఏ వెల్లడి..

**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 7 :**



ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు అమ్ముకోవాలని ఎవరైనా అధిక ధరలకు అమ్మితే అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఖమ్మం వ్యవసాయ సంచాలకులు ధనసరి పుల్లయ్య పేర్కొన్నారు మండల పరిధిలోని లచ్చగూడెం నాగిలిగుండా, పాతర్లపాడు, గ్రామాల్లోని ఫెర్టిలైజర్ దుకాణాలను ఆయన గురువారం తనిఖీ చేశారు మొదట ఎరువుల స్టాక్, రిజిస్టర్ ఫార్ములా, సెల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్ వాయిస్ లను పరిశీలించరు ఈ సందర్భంగా జే డి ఎ పుల్లయ్య మాట్లాడుతూ స్టాక్ బోర్డు తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని అంతేకాకుండా రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా నుంచి ఎప్పటికప్పుడు మండల ఎరువులు కేటాయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు అలాగే ప్రైవేటు ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస ఏ ఈ ఓ లు తదితరులు పాల్గొన్నారు.



# నానో యూరియా వాడటం వల్ల అధిక లాభాలు

- పర్యావరణ కాలుష్యం నుండి పంటలను కాపాడుకోవచ్చు
- నానో యురియా పిచికారి క్షేత్ర ప్రదర్శనలో ఏ.డీ.ఏ వెల్లడి



**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 7:**

నానో యురియా వాడకం వల్ల రైతులకు అధిక లాభాలు వస్తాయని మదిర వ్యవసాయ సంచాలకులు ఈ స్వర్ణ విజయచంద్ర తెలిపారు మండలంలోని చిన్నమండవ గ్రామంలో వరి వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన గురువారం నిర్వహించరు. ఈ సందర్భంగా విజయ చంద్ర మాట్లాడుతూ సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు.సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థం 30 నుండి 40 కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85 వరకు నత్రజని వినియోగ సామర్థం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందన్నారు పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని , ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని ఆయన తెలిపారు, రైతులు విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. అనంతరం పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో చింతకాని మండల వ్యవసాయ అధికారిణి సోములపల్లి మానస, వ్యవసాయ విస్తరణ అధికారి డి. కల్యాణి రైతులు పాల్గొన్నారు.

# గ్రామీణ వికాసం సౌభాగ్యం బిజెపితోనే సాధ్యం: కొండా

**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 7 :**



గ్రామీణ వికాస సౌభాగ్యం బిజెపితోనే సాధ్యమని బిజెపి మండల అధ్యక్షులు కొండ గోపి పేర్కొన్నారు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సూచన మేరకు చింతకాని మండలంలో ప్రతి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి కరపత్రాలు కార్యకర్తలకు గురువారంపంపిణీ చేశారు అలాగే చింతకాని మెయిన్ సెంటర్ లో 83, 84 బూతులలో కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి ఇంటింటి ప్రచారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా సీనియర్ నాయకులు జ్వాల నరసింహ రావు , మందడపు సుబ్బారావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి గత 11 ఏళ్లలో ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి, మారుమూల పల్లెటూర్లు సైతం కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని వారు అన్నారు పార్టీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వాళ్ళని చైతన్య పరచాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామాలలో వార్డ్ మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీ లుగా,జడ్పిటిసిలుగా పోటీ చేయాలనీ వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు కోరిపెల్లి శ్రీను,అనగాని రామారావు,సిద్దుమియా చెన్నూరి నాగచారి, ప్రధాన కార్యదర్శి గోధ మంగయ్య,ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, వలనుకొండ నరసింహారావు, రామకోటయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినాన్ని హక్కుల పరిరక్షణ దినంగా జరపాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**




ప్రపంచ ఆదివాసి దినాన్ని హక్కుల పరిరక్షణ దినంగా జరపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర కమిటీలు పిలుపు మేరకు రామారావు పేట కల్లూరు గూడెం గ్రామాలలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయి మాట్లాడుతూ.. ఆదివాసి గిరిజనలు ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నేడు ప్రజాస్వామికవాదులు ఆదివాసీలందరూ హక్కుల పరిరక్షణ దినంగా జరుపుకోవాలని అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

# విద్యార్థినిని వేధించిన ఉపాధ్యాయున్ని సస్పెండ్ చేయాలి..

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండలం లోనున్న ఏకలవ్య పాఠశాలలో ఒక విద్యార్థినినీ వేధిస్తున్న ఉపాధ్యాయుని అధికారులు సస్పెండ్ చేయాలని అతనిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని ఏవిఎస్పీ జిల్లా నాయకుడు సొంది మల్లు దొర డిమాండ్ చేశారు గురువారం ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాల సమస్యలకు నిలయంగా మారిందని పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుని నియమించాలని ఏకలవ్య పాఠశాలలో హిందీ రాష్ట్రాల టీచర్లు ఉండడంవల్ల లాంగ్వేజ్ ప్రాబ్లెం ఏర్పడి పిల్లలకు విద్య సరిగా అందట్లేదని ఆయన అన్నారు ఈ ప్రాంత విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన ఉండాలని దీనికి ఐటీడీఏ పీవో ఆర్సిఓ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కారం గోపాల్ జంపన్న రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మాతలు ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు







**భద్రాచలం ప్రభాతవార్త 07 ఆగస్టు 25 :**

ప్రతి మనిషిలో పరమాత్ముని యందు సంపూర్ణ నిష్ఠతో ఉండి దైనందిన కార్యక్రమాలు చేసుకుంటూ పోతే మనసులో వ్యక్తిత్వంలో రమణీయత పెరిగి భగవంతుని యొక్క ఆశీస్సుల వలన పరిపుష్టమైన జీవితాన్ని గడపవచ్చని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మాతలు కృష్ణవేణి, భావన అన్నారు. గురువారం నాడు ఐటీడీఏ పీవో ఛాంబర్ లో ప్రాజెక్టు అధికారి బి రాహుల్ కు రాఖీ కట్టి జ్ఞాపికను అందించి, ఐటీడీఏ సమావేశ మందిరంలో భద్రాచలం ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మాతలు ఏర్పాటుచేసిన కార్యక్రమములో ఐటీడీఏ అధికారులు, ఉద్యోగుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి మనిషి తమలోని ఏదైనా ఒక అవగుణం పరమాత్మునికి గిఫ్టుగా అర్పించి రోజుకు ఐదు సార్లు శాంతి అభ్యాసం చేయాలని అన్నారు. ప్రతి మనిషి పరమాత్మునికి సంబంధించిన దివ్య గుణములు పరమాత్ముని యందు సంపూర్ణ నిష్ట, ఆత్మలో దృఢత, ఆలోచనలలో పై పక్వత, మనసులో సంతుష్టత, బుద్ధిలో దివ్యత, సంస్కారములు శ్రేష్టత, దృష్టిలో పవిత్రత, మాటలలో మధురత, కర్మలలో ప్రావీణ్యత, సేవలలో నమ్రత, వ్యవహారములో సరళత, స్నేహములో ఆత్మీయత, ఆహారములో సాత్వికత, జీవితములో సత్యత, వ్యక్తిత్వంలో రమణీయత, నిద్రలో నిశ్చింతతతో ఉండి ఆ పరమాత్ముని యొక్క దీవెనలు పొందినప్పుడే మనిషి ఎటువంటి ప్రలోభాలకు పోకుండా జీవించవచ్చని అన్నారు. అనంతరం ఉద్యోగులందరికీ రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహి ంచి రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం భద్రాచలం బృందం సభ్యులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

## - పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్




**భద్రాచలం ప్రభాతవార్త 07 ఆగస్టు 25 :**

ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన గర్భిణీ స్త్రీలకు తల్లిపాల ప్రాధాన్యతపై తెలియజేసి పుట్టిన బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించేలా అవగాహన కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారంనాడు భద్రాచలం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు 2025 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మరియు సబ్ కలెక్టర్ మ్రీణాలి శ్రేష్టతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో గర్భిణీ స్త్రీలకు తల్లిపాల విశిష్టతపై మరియు గర్భిణీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారని ఆయన అన్నారు. తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని, అలాగే బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమని మండలాలలో ఉండే ఐసిడిఎస్ సిడిపివోలు అంగన్వాడి టీచర్లు ఆయాలు గిరిజన గ్రామాలలో ఇంటింటికి తిరిగి మహిళలకు అవగాహన కల్పించి చిన్న పిల్లల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయాలని అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, డి ఆర్ డి ఏ, లైన్ డిపార్ట్మెంట్లు, సిబ్బంది భాగస్వామ్యంతో గిరిజన గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుండి జరుగుతున్నాయని అన్నారు. గర్భిణీ మహిళలు ప్రసవం అయిన తర్వాత బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రిపాలు ఆ శిశువుకు తాగించాలని, బిడ్డకు ఆ పాలు దివ్య ఔషధంగా పనిచేస్తుందని, పుట్టిన పాప ఆరు నెలలు వయసు వచ్చేవరకు తల్లిపాలు మాత్రమే అందించాలని, ఇలా బిడ్డకు పాలు ఇవ్వడం వలన ఆ తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉండదని అన్నారు. అనంతరం 15 మంది గర్భిణీ స్త్రీలకు బాలామృతం అందించి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ స్వర్ణలత లేనిన, సిడిపిఓ జ్యోతి, సూపర్వైజర్లు అనసూర్య, చంద్రకళ వివిధ గ్రామాల నుండి వచ్చిన గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వనవాసి విద్యార్థులకు అస్వస్థత

## - వైద్యశాలకు తరలింపు

**చర్ల ఆగస్టు 7 ( ప్రభాతవార్త ):**

వనవాసీ కళ్యాణ పరిషత్ లో చదువుతున్న ఆదివాసీ విద్యార్థులు గురువారం అస్వస్థతకు గురైయ్యారు. చర్ల మండల కేంద్రంలోని వనవాసి విద్యాలయంలో 29 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కాగా గురువారం ఉదయం ఓ విద్యార్థి స్వల్ప అస్వస్థతకు గురికావడంతో నిర్వాహకులు విద్యార్థులు అందరికి స్థానిక వైద్యశాలకు తరలించి వైద్య పరిక్షలు నిర్వహించగా ఇద్దరికి వైరల్ ఫివర్ మరికొంత మందికి డెంగీ లక్షణాలు ఉన్నట్లు తేలింది. మరో ఇద్దరు రక్తహీనతతో భాదపడుతున్నట్లు తెలిసింది. వీరందరికీ వైద్యాధికారి బూరుగడ్డ సాయి చికిత్సలు అందించారు. ప్రస్తుతం అందరు విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్లు ఆయన ప్రభాతవార్త కు తెలిపారు. కాగా ట్రస్టు దాతల ద్వారా విద్యార్థులకు అవసరమైన అన్నీ వసతులు సమకూర్చుతున్నారు. అయినా విద్యార్థులు ఇలా అనారోగ్యానికి గురికావడంతో కొంత అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే వర్షాకాల సీజన్ కావడంతో కలుషిత నీరు అపరిశుభ్రత వాతావరణం పరిశరాల పరిశుభ్రత లేని కారణంగానే విద్యార్థులు ఇలా జరిగిఉంటుందా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# పర్ణశాలలో పవిత్రాల సమర్పణ





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

భద్రాచల దివ్య క్షేత్రంలో ప్రతి సంవత్సరం వలే ఆగస్టు 5 నుండి ఆగస్టు 9వ తేదీ వరకు జరుగుచున్న పవిత్రోతవాలలో భాగంగా గురువారం భద్రాచల అనుబంధ దేవస్థానం అయిన పర్ణశాలకు లాంచనంగా సాంప్రదాయబద్ధంగా పవిత్రాలను స్వామివారికి సమర్పణ చేశారు. భద్రాచల ఆలయం నుండి ఉప ప్రధాన అర్చకులు అయిన మురళీకృష్ణమాచార్యులు, శ్రీనివాస రామానుజన్, అర్చక స్వాములైన పవన్ కుమార్ ఆచార్యులు వారు సాంప్రదాయం ప్రకారం పవిత్రాలను తీసుకొని వచ్చారు. వారికి ఆలయ ధ్వజస్తంభం నుండి ఆలయ మర్యాదగా మంగళ వాయిద్యాల నడుమ స్వాగతించి.. ఆలయ ప్రదక్షిణ గావించి శాస్త్రోక్తముగా ముందుగా ప్రధాన ఆలయంలోని మూలమూర్తులకు తదుపరి ఉత్సవ మూర్తులకు సదరు పవిత్ర మాలలను సమర్పణ చేసి ఉపాలయములైన ఆంజనేయ స్వామి వారికి లక్ష్మీనారాయణ స్వామి వారికి వేణుగోపాల స్వామి వారికి అలాగే ఆలయ ధ్వజస్తంభమునకు పవిత్రాలను అలంకరించి తదుపరి ప్రధాన ఆలయ గోపురం నందు గల శ్రీ సుదర్శన పెరుమాళ్‌కు ఘనంగా పవిత్రమాలలను సమర్పణ చేయుట జరిగింది. ఈ కార్యక్రమం మొదటిసారిగా పర్ణశాల నందు నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్ కుమార్, ఆలయ అర్చకులు భార్గవాచార్యులు, నరసింహచార్యులు వారు పాల్గొన్నారు.




# ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

**బూర్గంపహాడ్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల తో సమావేశం ఏర్పాటు చేసి, విద్యార్థులను ఉద్దేశించి ప్రతిరోజు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని, ప్రతి విద్యార్థి అత్యుత్తమ మార్కులు సాధించే విధంగా చదువుకోవాలని తెలిపారు. కాంపిటీషన్ పరంగా ఫిజిక్స్ వాలా, క్లాటు, క్లాసులను క్రమం తప్పకుండా ఆన్లైన్లో చూసి నీట్, జెఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్ లో ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు పలు అంశాలు పైన, పలు సూచనలు తెలియజేశారు. తదనంతరం అధ్యాపకుల తో సమావేశము ఏర్పాటు చేశారు. కళాశాల రికార్డులను, తనిఖీ చేసి, సలహాలు సూచనలు తెలిపారు, . ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్లు పెరిగినందుకు కృషిచేసిన ప్రధానాచార్యులు చిన్నా ను, కళాశాల సిబ్బందిని అభినందించారు. విద్యార్థుల యొక్క యు.డైస్, అపార్ ల లో విద్యార్థుల వివరాలు తప్పులు ఉంటే, సరిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధ్యాపకులు ప్రతి విద్యార్థి యొక్క హాజరుశాతం పెరుగుదల గురించి ప్రయత్నం చేయాలని, ఫిజిక్స్ వాలా క్లాట్ క్లాసులను తప్పనిసరిగా నిర్వహించాలని, టైం టేబుల్ ప్రకారం క్లాసులు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ తూచ, తప్పకుండా నియమ నిబంధనలు, పాటించాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృంధం అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సుస్థిర వ్యవసాయంపైన, అంతర్ పంటలపైన రైతులకు అవగాహన

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

ఐటీసీ - ఎంఎస్‌కే బంగారు భవిష్యత్తు వారి ఆర్థిక సహకారంతో మైరాడ స్వచ్ఛంద సంస్థ దుమ్ముగూడెం మండలంలో కొత్తపల్లి గ్రామంలో సుస్థిర వ్యవసాయంపైన, అంతర్ పంటలపైన రైతులకు అవగాహన కలిపిస్తూ అతి తక్కువ ఖర్చు ఎక్కువ దిగుబడి వచ్చేలా పంటలు పండించాలని రైతులకు ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయాలని ఒకే పంట కాకుండా పంటలను మార్పులు తీసుకురావాలని అలా చేయడంలో రైతు అభివృద్ధి చెందుతాడని అగ్రికల్చర్ ఆఫీసర్ ఏఈఓ సాహిత్య రైతులకు వివరించినారు. మైరాడ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ ఎం.రాజు, కే.శాంతి అంతర పంటలపైన అవగాహన కలిపిస్తు జామాయిల్ వేసుకోవడం వలన మధ్యలో అంతర్ పంటలు వేసుకొని రైతు అభివృద్ధి చెందాలని అవగాహన కల్పించారు. మైరాడ సంస్థ వారు రైతులకు పొడి దుక్కిలో సీడ్ డీలరు ఉపయోగించుకొని ఒక ఎకరానికి 8 కేజీలు విత్తనాలు పట్టడం జరుగుతుంది అలాగే దమ్ములో డ్రమ్స్ ఉపయోగించి ఎకరానికి 8 కేజీల విత్తనాలు పడతాయి. రైతులకు ఒక ఎకరానికి వచ్చి 8 వేల నుండి 12,000 వేల ఖర్చు తగ్గుతుంది. రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏబిసి లీడర్ అప్కా రాజు, కోర్స ధర్మరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాలు ఎవరెస్ట్ స్థాయికి ఎదిగాయి

- ఆరు లక్షల మంది విద్యార్థులకు ఆశ్రమం
- పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక
- తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్

**ఖమ్మం ఆగస్టు 7 ప్రభాతవార్త:**

దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు,ఇంటర్,డిగ్రీ కళాశాల లు ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం ,నేడు గురుకులాలు ఎవరెస్ట్ స్థాయికి చేరుకున్నాయని , దాదాపు 6 లక్షల మంది విద్యార్థులకు ఆశ్రమం కల్పిస్తూ బావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నాయని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి కేవలం 293 గురుకుల పాఠశాలలు ఉండగా, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో 709 కి పైగా కొత్త గురుకుల పాఠశాలలు కొన్ని ఇంటర్,డిగ్రీ కాలేజీలు ప్రారంభించడం జరిగింది అన్నారు.మొత్తం వెయ్యికి పైగా గురుకులాల్లో సుమారు ఆరు లక్షల మంది విద్యార్థులకు అధునాతన సౌకర్యాలతో నాణ్యమైన ఉచిత విద్యా బోధనతో



పాటు భోజన, వసతి సదుపాయలు కల్పిస్తుదని, ఐఐటీ, ఐఐఎం, నీట్, దేశ విదేశాలలో క్యాట్, మ్యాట్, సాయుధబలగల పరీక్షలలో శిక్షణ నిస్తూ, కంప్యూటింగ్ కోడింగ్, డేటా సైన్స్, మేషన్ లెర్నింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిలో గురుకులాలు ప్రత్యేక శిక్షణనిస్తున్నాయని అన్నారు. టి జి పి ఎ వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరి యాదయ్య , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్ సారథ్యంలో అసోసియేషన్ కొనసాగుతున్నాయని, అందులో భాగంగా తెలంగాణ గురుకులాలు పేరెంట్స్ అసోషియేషన్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందిస్తూ వారికి నియమక పత్రాలను ఈ సందర్భంగా అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వరకాల విజయ కుమారి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్లమండల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మతంగి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ముత్యాల. రాజు, సహాయ కార్యదర్శి కొల్లి.వర్మ, ప్రచార కార్యదర్శి దర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ప్రారంభమైన ఉభయ రాష్ట్రాల నాటిక పోటీలు

- నెలనెలా వెన్నెల 8వ వార్షికోత్సవ సంబరాలు

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 7 ప్రభాతవార్త:**



ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు నెలనెలా వెన్నెల ఎనిమిదవ వార్షికోత్స వ సంబరాలు ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు గురువారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి . ప్రారంభ సూచికంగా జ్యోతి ప్రజ్వలన అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్క ృతిక సంస్థ బాధ్యులు అన్నాబత్తుల పుష్పరాణి ఖమ్మం కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేల్పుల విజేత రవీంద్రనాథ్ సతీమణి శ్రీమతి కోమలవల్లి అన్నా బత్తుల సుబ్రమణ్య కుమార్ డాక్టర్ నాగబతిని రవి, శ్రీ బయ్యాన బాబు, మోటమర్రి జగన్మోహన్రావు, నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్ ఎన్నారై ఫౌండేషన్ పెద్దలు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం అమరజీవి అన్న బత్తుల రవీంద్రనాథ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం సాయి కార్తీక్ క్రియేషన్ కాకినాడ



వారి సమర్పించిన ఎడారిలో వాన చినుకు నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది అద ఆధ్యాంతం .ప్రేక్షకులు చప్పట్లు మోగించారు. వృద్ధాశ్రమంలో బలవంతంగా వేసిన కొడుకు, తల్లిదండ్రులను దత్తత తీసుకుంటానని వచ్చిన మనోజ్ దత్తత ఇవ్వడానికి పాతిక లక్షలు డిమాండ్ చేసిన కొడుకు సురేష్ ప్రవర్తనను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు . మానవత్వం లేని కన్నా కొడుకు కర్కషత్వాన్ని చూపించి ప్రేక్షకులను ఆలోచింపజేశారు. అనంతరం కొత్త భూతం నాటికను ప్రదర్శించి అలరించారు కళాంజలి హైదరాబాద్ ఈ నాటికను ప్రదర్శించి ప్రేక్షకులను రంజింపజేశారు.



# నేడు వరలక్ష్మీ వ్రతం

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 7ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వాప్తంగా మహిళలు వరలక్ష్మి వ్రతం చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు శ్రావణమాసంలోని శుభశుక్రవారం నాటి వరలక్ష్మీవ్రతం తెలుగువారి సంస్క ృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే పర్వదినం. ఈ వరలక్ష్మీవ్రతం మహిళలకు మంగళప్రదమైందీ,శుభదాయకమైందీ. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీవ్రతం చేస్తారు. ముత్తయిదువులందరూ ఈ నోమును భక్తిశ్రద్ధలతో నోచుకుంటారు. వరలక్ష్మిదేవి, స్త్రీలకు సకలసంపదలూ ప్రసాదిస్తుందని విశ్వసిస్తారు. భాగ్యదాయిని, సౌభాగ్యదాయిని అయిన వరలక్ష్మిదేవిని వరాలు కోరుకోవాలంటే ముందుగా ఆ దేవిని ప్రసన్నం చేసుకోవాలి. అందుకే ఈ వ్రతం చేస్తారు. వరలక్ష్మీవ్రతం రోజున మహిళలు తెల్లవారే నిద్రలేచి ఇళ్ళు వాకిళ్ళు కడిగి ముగ్గులు పెట్టుకుంటారు. గుమ్మాలకు మంగళతోరణలు అలంకరిస్తారు. గడపలకు పసుపు, కుంకుమబొట్లు పెడుతారు. ఇంట్లో తూర్పుదిక్కున మండపం ఏర్పార్చుకుంటారు. ఆ మండపాన్ని అరటిపిలకలు, పువ్వులు, మామిడి తోరణలతో అలంకరిస్తారు. మండపానికి వసువు, కుంకుమలు పెడుతారు. మండంలో వెనుక వైపుగా లక్ష్మిదేవి చిత్రపటాన్నిగాని, విగ్రహాన్నీ వుంచుతారు. బంగారు, వెండి లేదా ఇతర లోహపు చెంబును శుభ్రంగా తోమి పసుపు, కుంకుమ బొట్లుపెడుతారు. దీనిపై కలశం ఏర్పర్చుకుంటారు. కొబ్బరికాయకు పసుపురాసి, కుంకుమ బొట్లు పెట్టి,కొత్త రవిక గుడ్డ కప్పి కలశం ఏర్పరుచుకోవచ్చు లేదా బంగారు లేక వెండి ముఖాన్నికుడా కలశంపై పెట్టుకోవచ్చు. మల్లెలు, మొల్లలు, సంపెంగలు,మొగలి పువ్వులతో కలశాన్ని, మండపాన్ని అలంకరిస్తారు. పలురకాల పువ్వులు, పండ్లు, పసుపు, కుంకుమలుఅక్షింతలు సిద్ధం చేసుకుంటారు. వరలక్ష్మి వ్రతం నాడు తొమ్మిది రకాల పిండివంటాలు చేసి, ఆ దేవికి నైవేద్యం పెట్టాలని పెద్దలు చెబుతారు. తొమ్మిది రకాలు చేయలేని వారు తమకు చేతనైనన్ని చేసుకోవచ్చు.కలశం ఏర్పరచిన తరువాత వరలక్ష్మిదేవిని ఆవాహనం చేసుకునేందుకు వరలక్ష్మిదేవిని ప్రార్థిస్తారు. పూజ కార్యక్రమం అనంతరం సాయంత్రం ఇరుగు పొరుగు ముత్తయిదువులను పేరంటానికి పిలిచి కాళ్ళకు పసుపు రాసి,నుదుట కుంకుమను పెట్టి నానబోసిన సెనగలతో పాటు తాంబూలం ఇచ్చి అక్షింతలు ఇచ్చి నమస్కరించి ఆశీర్వాం పొందుతారు.వచ్చిన పేరంటాలు అమ్మవారి మీద పాటలు పాడి హారతులు ఇచ్చి అక్షింతలు వేసి పూజిస్తారు. ఈ విధంగా చేసిన వారికి సకల శుభాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు..

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం

- పాలాస్తినాకు ఖమ్మంలో సబ్బండ వర్గాల సంఘీభావ ర్యాలీ

**ఖమ్మం, ఆగస్టు 7, ప్రభాతవార్త :**

పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధోన్మాద చర్యలకు దిగుతూ అమాయక ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఇజ్రాయిల్ దమన కాండను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో పెద్ద ఎత్తున సబ్బండ వర్గాలు పాలస్తినాకు అనుకూలంగా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. పాలస్తీనా ప్రజలకు ఆహారం, నీరు, వెళ్లకుండా అడ్డుకుంటూ వేలాదిమంది ప్రజల ఆకలి చావులకు కారణమవుతున్న ఇజ్రాయిల్ అమానుష దాడిని నిరసిస్తూ గురువారం ప్రజాస్వామ్యక వాదులు, మేధావులు వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు, విద్యార్థులు, మహిళలు, ఖమ్మం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సంఘీభావ ర్యాలీలో సిపిఐ జాతీయ నాయకులు అజీజ్ పాషా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకనపల్లి వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు మధు జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఖమర్, కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ హుస్సేన్, జమాతే ఇస్లామిక్ నాయకులు జైనుల్




పాషా, మహమ్మద్ ఇలియాస్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, పాలస్తీనా సంఘీభావ కమిటీ నాయకులు రవి మారుత్, కాకి భాస్కర్, మువ్వ శ్రీనివాస్, ఐవి రమణారావు, దేవిరెడ్డి విజయ్, బండారు రమేష్, మనోహర్ రాజు, డాక్టర్స్ ఎం.ఎఫ్ గోపీనాథ్, రవీంద్రనాథ్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న ఈ దాడుల మూలంగా గాజాలో ప్రజలకు నీరు,ఆహారం, మందులు, నిత్యవసర, సరుకులు, విద్యుత్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. చదువుకోవడానికి పాఠశాలలు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఆసుపత్రులను ప్రజలకు అందకుండా ధ్వంసం చేస్తున్నారు. ఇప్పటికీ గాజాలోని 20 లక్షల మంది ప్రజలు దుర్విద్య మైన జీవనం గడుపుతున్నారు. వేలాదిమంది ప్రజలు, పసిపిల్లలు, మహిళలు, వృద్ధులు మరణించారని, అక్కడి ప్రజలకు ఆహారం అందించకుండా ఇజ్రాయిల్ ఆంక్షలు విధించి బాంబులతో రాకెట్ దాడులు చేస్తూ ఉండడం వలన ఆహారం అందకపోవడం వల్ల తమ ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. అక్కడి ప్రజలు నిరంతరం ఆక్రమణలు, ఆంక్షలు, దాడులను ఎదుర్కొంటున్నారు. గాజాకు పేరుకు స్వేచ్ఛ ఇచ్చినట్లు ఇచ్చి భూమి సముద్రం గగనతలంపై లెక్కలేనన్ని ఆంక్షలు విధించి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పాలస్తీనా ప్రజలకు మద్దతుగా ఈ ర్యాలీలో



న్యాయవాదులు తిరుమలరావు, శేషగిరి, విప్లవ కుమార్, సుగుణరావు, జక్కంపూడి నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ విద్యార్థి సంఘాల నాయకులు రామకృష్ణ, ప్రవీణ్, వెంకటేష్ మస్తాన్ సురేష్, యువజన సంఘాల నాయకులు బషీర్, రామకృష్ణ, రాకేష్, రమేష్, మహిళా సంఘం నాయకులు బండి పద్మ, పోటు కళావతి, ఝాన్సీ, లక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఏనుగు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, ఖదీర్, సయ్యద్ కాశ్మీ, జలాలుద్దీన్ కాశ్మీ, ప్రసేన్, సీతారాం, అశోక్ తో పాటు వేలాదిమంది విద్యార్థులు ప్రజలు ప్రజాస్వామికవాదులు, మేధావులు, కవులు, కళాకారులు, ఉపాధ్యాయలు, ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల, కళాశాల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు నేత అయోధ్యకు కడసారి వీడ్కోలు

- అంతిమయాత్రలో పార్టీ జాతీయ, రాష్ట్ర నేతలు
- పార్టీలకతీతంగా నివాళులర్పించిన నేతలు
- భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు







**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 07 ః**

అలుపెరుగని పోరాటయోధుడు, భారతకమ్యూనిస్టు పార్టీ నిస్వార్థ నాయకుడు, పేదల పక్షపాతిగా గుర్తింపు ఉన్న రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లాపరిషత్ వైస్‌చైర్మన్ బొల్లోజు అయోధ్యాచారికి పార్టీ జాతీయ, రాష్ట్రనేతలు కడసారి వీడ్కోలు పలికారు. బుధవారం సూర్యపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన అయోధ్య పార్థివదేహానికి భారతకమ్యూనిస్టుపార్టీ ఘననివాళులర్పించింది. గురువారం అయోధ్య సొంతగ్రామమైన మణుగూరు మండలం రామానుజవరంలో ఆయన నివాసం వద్ద ప్రజల సందర్శనార్థం ఉంచిన పార్థివదేహానికి పార్టీ కండువాకప్పి ఉద్యమనేతకు నివాళులర్పించారు. సీపీఐ జాతీయ కార్యదర్శిసభ్యులు చాడా వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్రకార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యలతో పాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్యలు ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంతాపసభకు రామానుజవరం మాజీ సర్పంచ్ బాడిష సతీష్ అధ్యక్షత వహించారు. నేతలు మాట్లాడుతూ.. తమ పార్టీ ఒక అలుపెరుగని యోధున్ని కోల్పోయిందని, ఆయన మృతి పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా నిస్వార్థసేవలు చేసి ప్రజాసమస్యల పరిష్కారంలో ఉమ్మడిఖమ్మం జిల్లాలో తనకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పాటుచేసుకున్న అయోధ్య ఆశయసాధన కోసం పార్టీలోని ప్రతిఒక్కరు కృషిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఆయన అంతిమయాత్ర సందర్భంగా నిర్వహించిన భారీ వీడ్కోలులో పార్థివదేహం వెంట అంతిమసంస్కారం వరకు పాల్గొని నేతలు నివాళులర్పించారు. రామానుజవరం గ్రామప్రజలు అయోధ్య పార్థివదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్) సీఈ బి.బిచ్చన్న అయోధ్య పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఆయనతోపాటుగా మణుగూరు సింగరేణి కాలరీస్ ఏరియా జనరల్‌మేనేజర్ దుర్గం రామచందర్ నివాళులర్పించారు. అయోధ్య పార్థివదేహానికి కుటుంబసభ్యులు నిర్వహించిన అంతిమవీడ్కోలులో సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఆర్.మధుసూదన్‌రెడ్డి, పీర్నాకి నవీన్, వాసిరెడ్డి చలపతిరావు, వట్టం నారాయణదొర, కేవీరావు, శ్రీవాణీ, శివసైదులు, కమటం వెంకన్న, మిర్యాల రంగయ్య, జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, జంగం మోహన్‌రావు, యడారి రమేష్, అనంతనేని సురేష్, కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, నెల్లూరు నాగేశ్వరరావు, ముత్యం బాబు, కూచిపూడి బాబు, నిమ్మగడ్డ సత్యం, సాయిని వెంకటేశ్వరరావు, పొనుగంటి కిషన్‌రావు, పోశం భాస్కర్, శ్రీకర్, వేర్పుల నరేష్, వేర్పుల సురేష్, సామాజిక కార్యకర్త కర్నె రవి, మణుగూరు పట్టణ ప్రముఖులు, వర్తక, వాణిజ్య, వ్యాపారవేత్తలు, అసోసియేషన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం రైల్వేస్టేషన్ నూతన నిర్మాణం చేపట్టాలి

- నాలుగు రైలు సర్వీసులను పునరుద్ధరించాలి
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 07 ః**

మణుగూరు రైల్వే స్టేషన్‌ను కూనవరం ప్రాంతానికి తరలించి నూతన స్టేషన్‌ను నిర్మాణం చేయాలని, స్టేషన్ అభివృద్ధి, కొత్తగూడెం నుంచి అదనపు రైల్వేలైన్ల పనులు చేపట్టాలని కేంద్ర రైల్వే, ఆహార ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల సహాయక మంత్రి రవనిత్‌సింగ్ బిట్టూను కోరినట్లు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన గురువారం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్‌తో కలిసి ఢిల్లీలో రైల్వే సహాయక మంత్రిని కలిసి మణుగూరు రైల్వేస్టేషన్ అభివృద్ధితో పాటు గతంలో మాదిరిగా మణుగూరు నుంచి కొనసాగిన నాలుగు ట్రైన్ సర్వీసులను పునరుద్ధరించాలని ఆయనకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

## రాజుపేటలో సింగరేణి హెల్త్‌క్యాంపు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 07 ః**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామంలో గురువారం సింగరేణి కాలరీస్ సంస్థ ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి గనుల పరిసరప్రాంతాల గ్రామస్తులకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్న క్రమంలో రాజుపేట గ్రామంలో గురువారం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. 74మందికి వైద్యపరీక్షలు నిర్వహించి సాధారణ వ్యాదులకు ఉచితంగా మందులు అందించడంతోపాటు బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు వ్యాది నియంత్రణా మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వైద్యులు డాక్టర్ మణి, ఏరియా ఆస్పత్రి స్టాఫ్‌నర్సు రూపశ్రీ, సేవా కోఆర్డినేటర్ మారేశ్వరరావు, ఆస్పత్రి సిబ్బంది, రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 07 ః**



11వ జాతీయ చేనేతదినోత్సవాన్ని మణుగూరు పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మణుగూరు పద్మశాలీ భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. పద్మశాలీ సంఘ మండల అధ్యక్షులు, తెలంగాణ ప్రాంత రాష్ట్ర కార్యదర్శి దుస్సా సమ్మయ్య కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై చేనేత దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సంద్భరంగా ఆయన మాట్లాడుతూ.. పద్మశాలీలు ఐక్యంగా ఉండాలని, ప్రతిఒక్కరు చేనేత దుస్తులను ధరించి చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. భారతదేశ వ్యాప్తంగా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. చేనేత కార్మికుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి, చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని మణుగూరులో కూడా ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల పద్మశాలీ సంఘం ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మహేశ్వరపు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కురి నర్సింహారావు, కొరివి బసవయ్య, కూచన మల్లేష్, గోదావరి రాజేశ్వరరావు, కోట రాంబాబు, సిరిపురం కోటేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాస్, చీకటి తిరుపతయ్య, యలగందుల సురేష్, కోట వెంకటేశ్వరరావు, దాసరి అనిల్‌కుమార్, కూచన రవి తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ ఆదివాసి దినోత్సవంను జయప్రదం చేయండి




**అశ్వాపురం (ప్రభాతవార్త):**

అశ్వాపురం మండల కేంద్రం సీఐటీయూ కార్యాలయంలో గురువారం జరిగిన అత్యవసర సమావేశంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు పాయం నర్సిహారావు మాట్లాడుతూ ఆగస్టు తొమ్మిదిన ప్రపంచ ఆదివాసులు దినోత్సవం ను మండలంలోని ప్రతి ఆదివాసి గ్రామాలలో ఆదివాసి జెండాలు ఎగర వెయ్యాలని ఈ యొక్క కార్యక్రమం వాడవాడలో జయప్రదం చేసి భద్రాచలం ఐటిడిఏలో జరగబోయే కార్యక్రమంలో అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మోకాళ్ళ రమేష్ పోడియం పవన్ సీతమ్మ సోడె రమేష్ కారం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘన నివాళులు




**అశ్వాపురం(ప్రభాతవార్త) :**

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ అయోధ్య చారి కి అశ్వాపురం మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి అయోధ్య చారీ చేసిన సేవలను వారు కొనియాడారు.

## శిధిలావస్థలో పంచాయితీ బిల్డింగ్

**అశ్వాపురం (ప్రభాతవార్త) :**

మండలంలోని నెల్లిపాక గ్రామ పంచాయతీ బిల్డింగ్ శిధిలావస్థ లో ఉంది. ఈ బిల్డింగ్ ను 1970 వ సంవత్సరం లో నిర్మించారు. అప్పట్లో నెల్లిపాక ఉమ్మడి గ్రామ పంచాయతీ గా వున్నప్పుడు పియర్స్ లేకుండా డంగ్(సున్నపురాయి మిశ్రమం) తో నిర్మించిన గోడలపై స్లాబ్ తో బిల్డింగ్ ను నిర్మించారు. అనంతరం పలు దఫాలుగా వచ్చిన గోదావరి వరదల తాకిడికి కూడా గురైనది. ఇప్పటికీ సుమారు బిల్డింగ్ నిర్మించి సుమారు యాభై అయిదు సంవత్సరాలు కావటంతో ఈ బిల్డింగ్ శిధిలావస్థకు చేరుకొని కొంత కొంత భాగం కూలిపోతుంది. ఈ బిల్డింగ్ లో గ్రామ పంచాయితీ నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని భయంతో చేయవలసి వస్తుందని. ఎప్పుడు కూలిపోతుందో అని భయభ్రాంతులకు గురవుతున్నామని, నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం..

ఇల్లందు అర్బన్, ఆగస్టు 7, ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర నాయకులు గుగులోత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీలో గురువారం గడపగడపకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయన్నారు. గ్రామీణ వికాసం కోసం ఎంతో కృషి చేస్తున్న బిజెపి పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బట్టు రమేష్, నాయకులు



రామచందర్, శ్రీకాంత్, రాజేష్, సందీప్, నరసింహారెడ్డి, వీరన్న, సతీష్ తదితరులు ఉన్నారు.

## మీసేవ కేంద్రాల ఆకస్మిక తనిఖీ..

- అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవు
- అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్

ఇల్లందు, ఆగస్టు 7, ప్రభాతవార్త:

పట్టణంలోని మి సేవ కేంద్రాలలో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించేందుకు గురువారం జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమికంగా మిసేవ కేంద్రాలలో నిర్వహణ, శుభ్రత, సాంకేతిక వసతులు, సిబ్బంది ప్రవర్తన, సేవల వేగం వంటి అంశాలను తనిఖీ చేశారు. కేంద్రానికి వచ్చిన ప్రజలు చేస్తున్న దరఖాస్తులు, ముఖ్యంగా ఆదాయ ధ్రువపత్రాలు, మోలిక వృత్తి ధ్రువపత్రాలు, రేషన్ కార్డులు, జనన, మరణ ధ్రువపత్రాలు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తుల స్థితిని పరిశీలించారు. ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. మిసేవ ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రామాణిక ధరల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక రుసుములు వసూలు చేయరాదని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను మోసగించకుండా పారదర్శకతతో పనిచేయాలనీ, ప్రతి వినియోగదారుని పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. కేంద్రాలలో వున్న సూచిక బోర్డులు, సేవల



జాబితా, సేవలకు సంబంధించి రుసుముల వివరాలను తనిఖీ చేశారు. ప్రజలకు సేవలపై అవగాహన కల్పించే విధంగా వివిధ సేవలకు సంబంధించిన రుసుముల వివరాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండటం మాత్రమే కాదు, ప్రజలకు అవి వేగవంతంగా, పారదర్శకంగా, నాణ్యంగా అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. దీనిలో భాగంగా మిసేవ కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తాం అన్నారు. ప్రజల ఫిర్యాదులను జాగ్రత్తగా పరిశీలించి, వేగంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలి అని తెలిపారు. తనిఖీల్లో జిల్లా మేనేజర్ సైదేశ్వరరావు, తెలంగాణ గ్రీవెన్స్ అండ్ ట్రాన్సాక్షన్ సిస్టం జిల్లా మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్సం రాము కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఇఫ్టి

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 7, ప్రభాతవార్త :

ఇటీవల మరణించిన కొమరారం గ్రామపంచాయతీ కార్మికుడు కుర్సం రాము కుటుంబానికి తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యు)ఆధ్వర్యంలో గురువారం 4వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు)జిల్లా అధ్యక్షులు తొగర సామేల్, జిల్లా నాయకులు రామండ్ల మోహన్ రావు,అజ్మీర శ్రీను,సపావట్ వెంకన్న, సిపిఐ(ఎం ఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు వాంకుడోత్ మోతీలాల్,మోదు మాలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఆదివాసి హక్కుల కోసం పోరాట

ఇల్లందు,అర్బన్,ఆగస్టు 7, ప్రభాతవార్త :

ఐక్య ఉద్యమాలతోనే హక్కులను సాధించుకోవచ్చు అని ఆదివాసీ నాయకులు గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ల సమీక్షా సమావేశం ఇల్లందు కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో నిర్వహించారు. గుంపుడి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. రాష్ట్ర కమిటీ తరపున ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ,గురికి బాలయ్య, చంద్రమౌళి, నారాయణరావు హాజరయ్యారు.ఈ సమావేశం సుదీర్ఘ చర్చల అనంతరం ఈ క్రింది తీర్మానాలు చేయనైనది. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 24న వరంగల్ లోని అంబేద్కర్ భవన్లో సదస్సు జరుగుతుంది.ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ వేదిక ఆధ్వర్యంలో అక్టోబరు 5న ఇల్లందులో గల అయితా ఫంక్షన్ హాల్ లో 500 మంది పైచిలుకు ఆదివాసీలతో బహిరంగ సభ నిర్వహించబడుతుంది. ఈ సభలో అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు పాల్గొని ప్రసంగిస్తారు కనుక పాల్గొనాలని వేదిక తీర్మానించింది. ఈ వేదికకు నూతనంగా ఇకనుండి రమణాల లక్ష్మయ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నినాదాలు ఆపరేషన్ నిలిపివేయాలి. ఆదివాసీల మారణ హోమాన్ని ఆపివేయాలి. ఆదివాసి మహిళలపై అత్యాచారాలను ఆపివేయాలి.వనరుల దోపిడీని నిలువరించాలి.



పర్యావరణాన్ని కాపాడాలి. ఆదివాసి ప్రాంతాలలో పోలీసు క్యాంపులను ఎత్తివేయాలి.ఈ సమావేశం లో రమణాల లక్ష్మయ్య , ముక్తి సత్యం ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక కోఆర్డినేటర్స్. , తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మెంతెన సంజీవరావు, గుంపిడి వెంకటేశ్వర్లు తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు, రామటంకి అశోక్, తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఆదివాసి న్యాయవాది ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణపాక సత్యనారాయణ, వట్టం కన్నయ్య, టీపీఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కోశాధికారి కొప్పుల గీతారెడ్డి, దుర్గారావు వీరభద్రం తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు, ఎట్టి ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త:

కల్లూరు మండలం పోచవరం గ్రామంలో గురువారం జరిగిన దాసరి వెంకటి పద్మ కుమార్తె వివాహ వేడుకలో కల్లూరు మండల బిఆర్ఎస్ నాయకులు కట్ట అజయ్ కుమార్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల శ్రీనివాసరావు, చింతలపూడి బారిష్టర్, చింతలపూడి ప్రసాద్, చింతలపూడి జనార్ధన, చింతలపూడి సత్యనారాయణ, కట్టా చందు పాల్గొన్నారు.



## హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి: జడ్జి చంద్రిక

ఇల్లందు టౌన్, ఆగస్టు 7, ప్రభాతవార్త:



రాజ్యాంగం కల్పించిన హక్కులపై గిరిజనులు అవగాహన కలిగి ఉండాలని జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి సూచించారు. గిరిజన హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కోర్టు ఆవరణలో ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రజలు తమ హక్కులను గురించి తెలుసుకోవడం మూలంగా వారు పనిచేసే చోట వివక్షకు, ఆర్థిక అసమానతలకు గురికాకుండా ఉండవచ్చు అన్నారు. తద్వారా ప్రశ్నించే తత్వం వస్తుందని, ముఖ్యంగా మహిళలు శారీరకంగా, లైంగికంగా పడుతున్న ఇబ్బందుల నుండి బయటపడొచ్చు అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను చదివించే ఆర్థిక స్తోమత లేని కారణంగా ఆ పిల్లలు మధ్యలోనే చదువు ఆపివేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో సరైన వసతులు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఆర్థిక స్తోమత లేని కక్షిదారులకు కోర్టు ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు. మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో జరిగే అన్యాయాలు, అక్రమాలపై, వసతి గృహాల వసతులపై మీ దృష్టికి వచ్చిన సమస్యలను లేఖ ద్వారా తనకు సమాచారం అందించినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. అనంతరం కక్షిదారులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొంపల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, న్యాయవాదులు వెంకటనరసయ్య, నారాయణ, వెంకటేశ్వర్లు, కోర్టు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధులపై సమీక్ష

కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త

కల్లూరు లోని సీజనల్ వ్యాధులపై అంగన్వాడి ఆశ రిసోర్స్ పర్సన్ లతో సిబ్బందితో సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ఈ సమీక్షలో మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న ప్రాంతాలలో మురుగునీరు నిల్వ ఉండటం చెత్తాచెదారం ఉండటం అలాంటి ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, ఆ ప్రాంతాలలో నిర్వహించి తక్షణం ఆయిల్ బాల్స్ వేయాలని నిరుపయోగంగా ఉన్న గృహాలను గుర్తించి వారికి ఆ ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆశ, అంగన్వాడి, ఆరోగ్య కార్యకర్తలు, రిసోర్స్ పర్సన్లు మున్సిపాలిటీ పరిధిలోని ఆయా ప్రాంతాలలో గృహాలకు వెళ్లి పరిసరాల పరిశుభ్రతను, ఇంటి పరిశుభ్రతను, వ్యక్తిగత పరిశుభ్రతను ఈ సీజన్లో జాగ్రత్తగా ఉండాలని బృందాలు వారిగా వెళ్లి ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు రామారావు, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్వాడి రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.



## కేటీఆర్ ను కలిసిన గౌస్ ఉద్దీన్...



కారేపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త

సింగరేణి మండలం బి ఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్ గురువారం టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలవకుంట్ల తారక రామారావును హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గౌసుద్దీన్ ను కేటీఆర్ అభినందించారు పార్టీ కోసం వైరా నియోజకవర్గంలో పాటు సింగరేణి మండలం లో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని పార్టీ కోసం పనిచేసిన వారిని టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు మర్చిపోదని ఏ సమస్య వచ్చినా పార్టీ ఎన్నంటే ఉంటుందని కేటీఆర్ గౌసిద్దీన్ ను హామీ ఇచ్చారు ఈ సందర్భంగా గౌసుద్దీన్ వైరా నియోజకవర్గ సమస్యలపై వివరించారు అదేవిధంగా తన కుమార్తె అయిన షేక్ మదీనా కౌసర్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ మైసమ్మగూడలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్నారు కాలేజీలో మెస్ ఫీజు ను కేటీఆర్ చెల్లిస్తానని హామీ ఇచ్చి లాప్టాప్ ను అందజేశారు.

## కామేపల్లిలో భారీ వర్షం

### ఉధృతంగా ప్రవహిస్తున్న పొన్నెకల్లు బుగ్గ వాగు

కామేపల్లి,ఆగష్టు 7 ప్రభాత వార్త :



కామేపల్లి మండలం పొన్నెకల్లు బుగ్గవాగు పొంగి పొర్లుతుంది. బుధవారం రాత్రి నుండి గురువారం వరకు ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. దీంతో వరద నీరు భారీగా వచ్చి చేరడంతో బుగ్గవాగు ఉధృతంగా ప్రవహి స్తుంది. దీంతో ఖమ్మం జిల్లా కొత్తలింగాల మహబూబాబా ద్ జిల్లా డోర్నకల్ ప్రధాన రహదారిపై వాగు వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటం తో రెండు జిల్లాలకు రాకపోక లు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో మళ్లింపు మార్గంలో ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తున్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న బుగ్గ వాగును తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జీ.రవీందర్, ఎస్సై బి.సాయికుమార్, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది సందర్శించారు. వాగు ఉధృతిని పరిశీలించారు. ముందు జాగ్రత్త చర్యగా ఆ రహదారిపై ట్రాక్టర్లు అడ్డుపెట్టి ప్రయాణాలను నిలిపివేశారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తుం డటంతో ప్రయాణికులు, ప్రజ లు రాకపోకలు సాగించవద్దని మళ్లింపు మార్గంలో ప్రయాణా లను చేయాలని సూచించారు. సిబ్బంది అక్కడే మకాం వేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తూ ప్రమాదా లు చోటు చేసుకోకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నారు. కాగా మండలంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకలు, చెరువులు, కుంటలునీటితో నిండి జలకలను సంతరించుకున్నాయి. దీంతో రైతులు వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. జోరుగా వరి నాట్ల ప్రక్రియ కొనసాగు తుంది. క్షేత్రస్థాయి సందర్శనల ద్వారా మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి నాట్ల ప్రక్రియలో అనుసరించాల్సి న పద్ధతులపై రైతులు, వ్యవసాయ కూలీలకు పలు సలహాలు, సూచనలు, మెలకువలను వివరిస్తున్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్లు,సబ్బులు పంపిణీ

కామేపల్లి,ఆగష్టు 7 ప్రభాత వార్త:

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు వాటర్ బాటిల్లు, సబ్బులు, కోల్గేట్ పేస్టులను గురువారం పంపిణీ చేశారు. 510 సంవత్స రాల విద్యార్థుల కు మంచినీరు, పరిశుభ్రత, మ రుగుదొడ్డి, హైజీన్ పెంచేందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు. ఈ ప్రోగ్రామ్ ను ఒంటరి యో టీచర్స్ ఫెడరేషన్ ఇంటర్నేషనల్ అసిస్టెన్స్ కమిటీ, కెనడా వారి ఆర్థిక సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా చార్డు సంస్థ చైర్మన్ సామల బాబు విద్యార్థు ల హైజిన్ మెయింటెనెన్స్, శుభ్రమైన దుస్తులతో పాఠశాలకు రావడం కొరకు సంసిద్ధత వంటి అంశాలను వివరించారు. చార్డ్ వైస్ చైర్మన్ గుడిచుట్లా రామనాథం, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు యశోద, ప్రముఖ సామా జికవేత్త, జాతీయ ఉత్తమ అవా ర్డు గ్రహీత చిలుముల రమేష్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జర్పల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## భగ్గు మన్న భానుడు

దమ్మపేట రూరల్ ఆగస్టు 7 ప్రభాతవార్త

:దేశంలో నైరుతి పవనాలు ముందుగానే ప్రవేశించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో వర్షాలు ఊరించి ఉసురుమనిపించాయి. ఎండాకాలంలో ఎండలు మండుతాయనేది సహజం. కానీ మే నెలలో పడిన వర్షాలకు జనం వేడి ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం పొందారు. వర్షాకాలంలో మాత్రం అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైన చినుకు జాడ లేక ఎండలు విపరీతంగా మండుతున్నాయి. గత వారం రోజులుగా భానుడి భగభగలతో ఉష్ణోగ్రతలు అధికమవడంతో జనాలు అల్లాడుతున్నారు. ఉక్కపోతలతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎండాకాలంలో ఉపయోగించినట్టుగా పగటి వేళల్లో ఏసీలు ఉపయోగిస్తున్నారు. రాత్రి వేళల్లో ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైన అక్కడక్కడ చినుకులు పడి ముఖం చాటేశాయి. మధ్య కాలంలో పడిన కొద్దిపాటి వర్షాలకు వరి నాట్లు పడుతున్నాయి. వర్షాల కోసం వరి నాట్లు వేసిన రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. చాలా రోజుల తర్వాత గురువారం మధ్యాహ్నం మాత్రం కొద్దిసేపు మబ్బులేసి ఊరించి ఉపశమనం కలిగించింది. చినుకులు పడి వాతావరణం చల్లబడుతుందేమోనని జనం ఎదురుచూస్తున్నారు.

## పసి పిల్లలకు తల్లిపాలే శ్రేష్టం



కారేపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త

పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చే తల్లిపాలే శ్రేష్టకరమని అంగన్వాడి సూపర్వైజర్ మాలతి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్స వాలు సందర్భంగా గురువారం భాగ్యనగర్ తండా సెక్టార్లోబాగ్యనగర్4 అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన క ముర్రుపాలు యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతబిడ్డకు మొదటి రోగ నిరోధక టీకా అంటే ముర్రుపాలు పట్టించడమే బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టిన బిడ్డకు రోగనిరోశక్తి చాలా అధికంగా ఉంటుంది దానివల్ల బిడ్డకు ఎటువంటి అనారోగ్యాలు ఉండమన్నారుబిడ్డకు బిడ్డకు తల్లిపాలు పట్టడం వలన తల్లికి రొమ్ము క్యాన్స రు వంటి జబ్బులు రాకుండా ఉంటాయనిఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలన్నారు 6 నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహారం మొదలుపెట్టి అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలను రెండు సంవత్స రాల వరకు కొనసాగించాలి అని సూచించారు. అనంతరం సిబ్బందిముర్రు పాలు !!మొదటి వ్యాధి నిరోధక టీకాఅమ్మ పాలు !! అమృతం లాంటిదిడబ్బా పాలకన్న !! తల్లి పాలు మిన్నతల్లిపాలు అమృతం పోతపాలు అనారోగ్యంనినాదాలతో ర్యాలీ నిర్వహించనైనదిఈ కార్యక్రమానికి ఏఎన్ఎం నీలాబాయి అంగన్వాడీ కార్యకర్తలు జి సరితా జే పద్మ ఎల్ సుజాత గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ కాలుష్య నివారణలో చెట్ల పెంపకమే ప్రయోజనం



కారేపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకై మొక్కల పెంపకమే ప్రధానమని నాటిన ప్రతి మొక్కను సంరక్షి ంచే బాధ్యత అందరి పైన ఉందని ఎంపీడీవో అన్నారు. సింగరేణి మండలంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం సీతారాంపురం కోమట్ల గూడెం గ్రామాల మధ్య గల రహదారుల ప్రక్కన మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సింగరేణి మండలంలో ఆర్ఎన్బి రహదారులకు ఇరువైపులా 4000 మొక్కలను పెంచే విధంగా మెగా కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చేపట్టామన్నారు. ఎనిమిది అడుగులకు పైగా మొక్కలను నాటేందుకు మండలంలో వివిధ గ్రామ పంచాయతీల రహదారుల ప్రక్కన పనులు చేపట్టే అన్నట్టు తెలిపారు. మొక్కలను పెంచే కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలన్నారు. స్వచ్ఛందంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కొండపల్లి అనిల్ కుమార్ రాజేశ్వరి ఏపీవో కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ ఆదివాసి దినోత్సవం విజయవంతం చేయండి

దమ్మపేట, ఆగష్టు 7 ప్రభాతవార్త:



ఆగష్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్స వం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిగ్రామంలో ఆదివాసి జండా ఎగరవేసి జాతి ఐక్యతను చాటాలని ఆదివాసి సంక్షేమపరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర పిలుపునిచ్చారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరిగే ఈఆదివాసీ దినోత్స వానికి గ్రామ గ్రామాన నిర్వహించి పండగలా చేయాలని, ఆదివాసిదినోత్స వానికి ప్రభుత్వం సెలవు ప్రకటించాలని, ఈ రాష్ట్ర ప్రభుత్వంఆదివాసి దినోత్స వం నిర్వహించుటకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తెల్లం రామారావు దొర, ఆదివాసి నాయకపోడు సంఘం రాష్టనాయకులు గడ్డం వెంకటేష్, ఆదివాసి సీనియర్ నాయకులు వాడే భద్రం, తాటిచంద్రరావు, గుళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జంధ్యాలను డైరెక్షన్ చేయడం నా అదృష్టం సినీ నటులు సుబ్బరాయ శర్మ



దమ్మపేట రూరల్ ఆగష్టు 7 ప్రభాతవార్త :

జీవనజ్యోతి అనే నాటికలో జంధ్యాల నటించడం జరిగిందని ఆయనను డైరెక్షన్ చేయడం నా అదృష్టం అని సినీ నటులు సుబ్బారాయ శర్మ అన్నారు. మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో తన సోదరుడు విశ్రాంత ఉద్యోగి సదాశివరావు నివాసానికి గురువారం ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఆయన నటించిన పాత్రల గురించి, తనకు గుర్తింపునించిన నాటక రంగం నుంచి సినిమా రంగానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. తను చేసిన పాత్రల గురించి ఆయన సరదాగా ముచ్చటించారు. తన మొదటి సినిమా శ్రీవారికి ప్రేమలేఖ జంధ్యాల డైరెక్షన్లో నటించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 250 చిత్రాలకు పైగా నటించానని ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో చిన్న సినిమాలతో మంచి హాస్యనటుడిగా ప్రజలు గుర్తించారని, చిరంజీవి అన్నయ్య సినిమాలో తను చేసిన కలెక్టర్ పాత్ర జనాలకి మరింత దగ్గర చేసిందన్నారు. మగధీరలో మంచి పాత్ర చేశానని ఇటీవల కాలంలో విడుదలైన పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు లో మంచి పాత్ర పోషించానని ఆయన తెలిపారు. తెలుగు సినిమా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ప్రస్తుతం టీవీ రంగంలో కూడా తను నటిస్తున్నానని తెలిపారు. తను ప్రజలకు ఎప్పుడూ దగ్గరగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. షార్ట్ ఫిలిం, నాటక రంగంలోనూ రాణిస్తున్నానని ప్రజలు ఆశీస్సు లు ఉన్నంతకాలం నటిస్తూ ఉంటానన్నారు. చాలాకాలం తర్వాత తన సోదరుడు సదాశివరావును కలిసి సరదాగా గడపాలని ఇక్కడికి చేయడం జరిగిందని తెలిపారు. ఆయనను గ్రామస్తులు మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సత్కరించారు. తనపై ఇంత ప్రేమాభిమానాలు చూపిన గ్రామస్తులకు మీడియా మిత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలీసుల అదుపులో ఐదుగురు వ్యక్తులు

దమ్మపేట రూరల్ ఆగస్టు 7 ప్రభాతవార్త

:మండల పరిధిలోని గండులోపల్లి బైపాస్ రోడ్డు శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు గురువారం అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ : 2,800 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి అని తెలిపారు.

## తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం.

*తిరుమలాయపాలెం, ఆగస్టు 07(ప్రభాత వార్త)*



తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని అంగన్వాడి మొదటి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు తిరుమలాయపాలెం ప్రాజెక్టు సి.డి.పి.ఓ కవిత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ముర్రుపాలు అమృతంతో సమానమని, పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు తాగించడం వలన శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రతి గర్భిణి ప్రసవం పొందిన వెంటనే ముర్రు పాల విషయంలో అశ్రద్ధ వహించవద్దని, ముర్రుపాలె శిశువుకి మొదటి టీకా అని తెలియజేశారు. ప్రతి అంగన్వాడీ టీచర్ బాధ్యతగా ముర్రుపాల ప్రాముఖ్యతను గర్భిణీ స్త్రీలకు ముందుగానే వివరించాలని తెలియజేశారు. ప్రతి అంగనవాడి కేంద్రంలో మునగాకు పొడిని సిద్ధం చేసి ఉంచారని, అది తినడం వలన గర్భిణీకి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ప్రతి ఒక్క గర్భిణీ క్రమం తప్పకుండా అంగన్వాడి సెంటర్లలో మునగాకు పొడిని ఆహారంలో భాగంగా రోజు తినాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సావిత్రి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మ్మ, టీచర్ లు వాణి, సుభాషిని, లక్ష్మి మ్మ, వీరబాబు, ఏ.ఎన్.ఏం నాగలక్ష్మి మ్మ, అంగన్వాడీ టీచర్లు గీత, స్వరూప, ఆశా వర్కర్ లు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ఆదరించాలి నేతన్నలకు ఉపాధి కల్పించాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 07, ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలని, తద్వారా నేతన్నలకు ఉపాధి లభిస్తుందని చేనేత సహకార సంఘం సూర్యాపేట అధ్యక్షులు కడారి భిక్షం అన్నారు. చేనేత సహకార సంఘం సూర్యాపేట ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కడారి బిక్షం చేనేత జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం జియో ట్యాగింగ్ నెంబర్లు ఇవ్వాలని అన్నారు. చేనేత భరోసా కార్యక్రమం అర్హులైన అందరికి ఇవ్వాలని చేనేత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని తెలిపారు... ఈ కార్యక్రమంలో చేనేతసహకార సంఘం కోశాధికారి బాలెం ఎల్లయ్య, ఎలగాని యాదగిరి, ముషం వెంకట నారాయణ, గండూరి రమేష్, రాపోలు గిరీష్, జుంక నరసయ్య పలువురు చేనేత కళాకారులు పాల్గొన్నారు... ఈసందర్భంగా చేనేత కళాకారులను శాలువాలతో సన్మానించారు.

## ప్రభుత్వ పథకాల పంపిణీలో సొంత డబ్బా ఎందుకు

*..తిరుమలగిరి ఆగస్టు ఏడు ప్రభాతవార్త.*

కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి అన్నారు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమంలో గత ప్రభుత్వ సొంత డబ్బా కొట్టడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో ఏ ఒక్కరికైనా రేషన్ కార్డు ఇచ్చారా అని ప్రశ్నించారు.. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం ఎస్సారెస్పీ కాలువలు తవ్వకాలు జరిగాయని, కాలువ ల ద్వారా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గోదావరి జలాలు విడుదల చేశాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జలయజ్ఞం ద్వారా ప్రాజెక్టు కట్టారని, కాలువలు తవ్వారని తెలిపారు. కనీసం ఎస్సారెస్పీ కాలువలకు మట్టి కూడా తీయలేదని ఆయన ఆరోపించారు.

## యూటీ పనులను పరిశీలించిన ఇరిగేషన్ సీఈ, ఎస్ఈ

*కూసుమంచి, ఆగస్టు 7 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం పాలేరు సాగర్ ఎడమ కాలువ వద్ద రూ .14 కోట్లతో నిర్మిస్తున్న య్యూటీ (అండర్ టన్నెల్) పనులను గురువారం ఇరిగేషన్ శాఖ సీఈ ఓబీ రమేష్ బాబు, ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను గుత్తేదారు గోపాలరావు మూడు షిఫ్టుల ప్రకారం పనులు నిర్వహించామన్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేశారని మిగిలిన చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కు వడ్ల డ్రై మిషన్ కొనుగోలు

*నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త*



:రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డుకు కొత్తగా వడ్ల డ్రై మిషన్ ను రూ.13 లక్షల 70 వేలతో కొనుగోలు చేసినట్లు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు గురువారం విలేకరులకు తెలిపాడు. ఈ మిషన్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్విని చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి యం. రాధ, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, వ్యవసాయ మార్కెట్ సూపర్ వైజర్ భాస్కర రావు, ఏఈఓ అరవింద్, మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో 1000మొక్కలకు ప్లాంటేషన్ చేస్తున్నాం



*కూసుమంచి, ఆగస్టు 7 (ప్రభాతవార్త)*

: కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు పంచాయతీ గోపాలరావుపేట నుంచి కూసుమంచి వరకు ప్రధాన రహదారి వెంట మొక్కలను నాటేందుకు ప్లాన్ చేస్తున్నామని కూసుమంచి ఎంపీడీవో రామచంద్రరావు తెలిపారు. గురువారం జీళ్ళచెరువు గ్రామంలో ప్లాంటేషన్ కోసం మొక్కలను నాటేందుకు ఈజీఎస్ కూలీలు గుంతలను తీస్తుండగా ఎంపీడీవో రామచంద్రరావు, ఈసీ కరుణ, ఏపీఓ అప్పారావు, కార్యదర్శి రాజేష్, టీఏ నరేష్ పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు. ప్రణాళిక ప్రకారం గుంతలు తీయాలని సూచించారు. ప్రతి గుంతకు మొక్కను ఏర్పాటు చేయాలని, 1000 మొక్కలను నాటి సంరక్షి ంచేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అతి త్వరలో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ పథకాల పంపిణీలో సొంత డబ్బా ఎందుకు

*..తిరుమలగిరి ఆగస్టు ఏడు ప్రభాతవార్త.*

కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి అన్నారు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమంలో గత ప్రభుత్వ సొంత డబ్బా కొట్టడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు మట్టి కూడా తీయలేదని ఆయన ఆరోపించారు. మీ హయాంలో రుద్రమదేవి చెరువును రిజర్వాయర్ గా మారుస్తామని చెప్పి

# తిరుమలాయపాలెం రెవెన్యూ'లో తగ్గని అవినీతి

### మూడు రోజుల క్రితమే ఒకరు సస్పెండ్. ?వ్యవసాయ భూమి సర్వే చేయమని వెళ్ళగా లంచం డిమాండ్ చేశారని ఆరోపణలు.

*తిరుమలాయపాలెం, ఆగస్టు 07(ప్రభాతవార్త*

)తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ కార్యాలయం అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా ముద్రపడేలాండి.ఇప్పటికే తహసీల్దార్ కార్యాలయంలో కొంతమంది అధికారులు లంచం తీసుకుని అక్రమాలకు పాల్పడుతున్నారని రైతులు,ప్రజలు,ప్రజాసంఘాల నాయకులు నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.ఒక పక్క పట్టుమని మూడు నెలలు పూర్తి కాకుండానే రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండకుండా సమయపాలన పాటించడంలేదని, చట్టంలోని లేని సాకులు చూపెడుతూ రిజిస్ట్రేషన్లు ఆపుతున్నాడని తహసీల్దార్ పై అనేక ఆరోపణలు వినిపిస్తుంటే, మరోపక్క రెవెన్యూ అధికారులపై అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని భారీ ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.అయినా కూడా కొంతమంది రెవెన్యూ సిబ్బందిలో మార్పు రాకపోగా, వారి అవినీతి అక్రమాలకు అడ్డు ఎవరు లేరన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజల సమస్యలు తీర్చాల్సిన రెవెన్యూ సిబ్బందే దళారుల అవతారం ఎత్తి అందినకాడికి దండుకుంటున్నారని,ఈ వ్యవహారం కొన్ని రోజులుగా భారీగా ప్రచారం జరుగుతున్నదని విశ్వసనీయ సమాచారం.! మూడు రోజుల క్రితమే ఒకరు సస్పెండ్.?మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ కార్యాలయంలో ఏఈగా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ రైతుల వద్ద లంచం డిమాండ్ చేశాడని అతనిని నిధులనుండి సస్పెండ్ చేసిన ఘటన మరవకముందే మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో మరో అవినీతి పందికొక్కు బయటపడింది. ఇతనిపై గతంలోనే అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ కొందరు మధ్యవర్తులు, రాజకీయ నాయకుల అండదండలతో తప్పించుకు తిరుగుతున్నాడని విమర్శలు వినిపిస్తున్నాయి.సర్వేయర్ ను విధుల నుండి తొలగించాలి.!.. గుగులోత్.రవి గిరిజన రైతు, బచ్చోడు తండా గ్రామం.అవినీతికి అడ్డాగా తిరుమలాయపాలెం తహసీల్దార్కార్యాలయం అని విమర్శలు వినిపిస్తుంటే నిజం కాదేమో అనిపించింది. కానీ నిన్న నాకే ఆ సంఘటన ఎదురైతే ఆశ్చర్యమేసింది. భూ సర్వే కోసం మీ సేవలో ఆన్లైన్ చేసుకొని తహసీల్దార్ కార్యాలయంకు వెళ్ళగా.. ఎమ్మార్వో లేకపోవడంతో ధరణి ఆపరేటర్ ను వెళ్లి దీని వివరాలు అడగగా, అతను సర్వేయర్ ను కలవమన్నాడు.సర్వేయర్ ను కలిసి విషయం వివరించగా, సర్వే చేయాలంటే కొంతమేర ఖర్చు అవుతుందని చెప్పాడు. నేను ఇంతకుముందే మీ సేవలో ఆన్లైన్ చేసుకొని వచ్చానుగా ఇంకా ఎందుకు ఖర్చు అవుతుంది సార్ అని అడగడంతో, సర్వేర్ అప్పయ్య, అది గవర్నమెంట్ కు చెందుతుంది. నేను మీ గ్రామం వచ్చి సర్వే చేయాలంటే ఎంతో కొంత ఇవ్వాల్సిందే అన్నాడు. ఎంత ఇవ్వమంటారు అని అడగగా.. అతను రూ.10000/ వేలు నా వద్ద నుండి డిమాండ్ చేశారు. అలాగైతే నేను కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అక్కడ విషయం వివరిస్తా అని చెప్పడంతో, నా ఫైల్ ఇవ్వకుండా మీరు ఇక్కడి నుండి వెళ్ళండి అని నన్ను బెదిరించాడు. నేను బలవంతంగా నా ఫైల్ ను తీసుకొని అక్కడ నుండి వచ్చాను. కొద్ది గొప్ప చదువుకున్న మాలాంటి యువ రైతుల నుండే రెవెన్యూ అధికారులు లంచాలు డిమాండ్ చేస్తున్నారంటే, ఇక సామాన్య రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఇలాంటి అవినీతి చీడపురుగులను విధుల నుండి సస్పెండ్ చేయాలని బచ్చోడు తండా గ్రామానికి చెందిన గుగులోత్. రవి డిమాండ్ చేశారు.



## పెనుబల్లి మండలంలో తల్లిపాల వారోత్సవాలు



పెనుబల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త:

పెనుబల్లి గ్రామపంచాయతీలోని నాలుగు అంగన్వాడి సెంటర్లలో గురువారం తల్లిపాల వారోత్స వాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాలను పెనుబల్లి సర్కిల్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ కృష్ణకుమారి, ఆయా, పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన దయానంద్




పెనుబల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త:

పెనుబల్లి మండలం, ఉప్పలచలక గ్రామంలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, వంటశాల పరిశుభ్రతను పరిశీలించారు, ఉపాధ్యాయుల రోజువారి హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేవిఆర్, కిష్టారం, సిహెచ్ పిల్లో ఐఎన్టీయూసీ నల్ల బ్యాడ్జిలతో నిరసన...

### - సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కరించండి

### - ఐఎన్టీయూసీ వినతి పత్రం...



సత్తుపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త :

సత్తుపల్లి పట్టణంలో సింగరేణి ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సూచనతో గురువారం జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , ఐఎన్టియూసి ఫిట్ కార్యదర్శిలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో గురువారం ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని జెవిఆర్ ఓ సి, కిష్టారం ఓసి మేనేజర్, సిహెచ్ పి ఇన్చార్జ్ ఇన్చార్జీలు రాజేశ్వరరావు బుడగం రామకృష్ణ, మోహన్ లకు వినతి పత్రం అందజేశారు. ఉద్యోగుల ప్రధాన సమస్యలపై బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు ప్లేడే ఎన్ 1 , 50 పీహెచ్డీల ఎత్తివేత , మెడికల్ బోర్డు పునరుద్ధరణ , సొంత ఇంటి కల , 35 లాభల వాటా , నూతన బొగ్గు గనులు , పెర్క్స్ పై ఆదాయ పన్ను రాయితీ , మారు పేర్లు మార్పు , ప్రమోషన్ పాలసీలు , ట్రాన్స్ఫర్ పాలసీ పునరుద్ధరణ లాంటి సమస్యల పరిష్కారానికి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ సంస్థ పరిరక్షణ , కార్మికుల సంక్షేమం , కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే విషయంలో , నూతన హక్కుల సాధనలో ఎల్లపుడు కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అశ్వక్ , విశ్వేశ్వరరావు , కోటి , సురేష్ , ఐ.వి రెడ్డి , చంద్రమోళి , రత్నాకర్ , రఫీ , కిషన్ రావు , రషీద్ , బాలు , పొట్టి కిరణ్ , చంద్రశేఖర్ , వెంకటస్వామి , మురళి , రాజశేఖర్ , కట్ట కృష్ణ , సదానందం , ఏ.రాజేశ్వరరావు , అప్రోచ్ , గుత్తుల నవీన్ , డి.శ్రీనివాస్ , రాజశేఖర్ , జితేందర్ రెడ్డి , యాకూబ్ , నజీర్ , హమీద్ , హనుమంతు , చంద్రగిరి మోహన్ , ఎర్రబెల్లి ఈశ్వర్ , ఈర్ల నగేష్ , దొడ్డపల్లి రమేష్ , బండి రామకృష్ణ , రావుల చంద్రశేఖర్ , గుండె రమేష్ , సంతోష్ , కాల్ మధు , వేణు , భవాని శంకర్ , ఉపేందర్ , అశోక్ , తుమ్మూరు నాగయ్య , దామోదర్ , వెంకట్ రెడ్డి , శ్రీనివాస్ , మహేష్ , ఎల్లం కోరి , సతీష్ రెడ్డి , వినోద్ , అక్బర్ , బాషా , గుడిపల్లి శ్రీనివాస్ , ఆకుల వెంకటేశ్వర్లు , కొమురయ్య , పిచ్చయ్య , ఈ.శ్రీనివాస్ , చంద్రశేఖర్ ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాకర్లపల్లి ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం...



సత్తుపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త :

సత్తుపల్లి మండలం కాకర్లపల్లి ఎస్సీ కాలనీలో గత కొంతకాలం నుంచి విద్యుత్తు లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసుల సమస్యలను ఎట్ట కేలకు విద్యుత్ శాఖ తీర్చింది. కరెంటు లో వోల్టేజ్ సమస్య ఎప్పటి నుండోఉండి ఇబ్బంది పడుతున్నా మన విద్యుత్తు శాఖ ఏడిఈ ప్రసాద్ బాబుకు కాలనీవాసులు వివరించారు . స్పందించిన విద్యుత్ ఏడిఈ సూచన మేరకు 2, ట్రాన్స్ఫారములు, 2 కరెంటు ఫోల్స్ వేయించి ఎస్సీ కాలనీ లో వోల్టేజ్ సమస్య గురువారం తీర్చినందుకు, ఏడి ఈ , ప్రసాద్ బాబు,కి ఎస్సీ కాలనీ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు., ఈ కార్యక్రమంలో, ఏఈ కావ్య, ఎల్ ఐ, రామారావు , అసిస్టెంట్ , లైన్మెన్, చంద్రశేఖర రావు, గ్రామ పెద్దలు, కొప్పుల నాగేశ్వరావు , కాకర్లపల్లి ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## నేషనల్ మెరిట్ స్కాలర్షిప్‌కు శ్రీవాణి విద్యార్థులు ఎంపిక...




సత్తుపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను సత్తుపల్లి శ్రీవాణి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు 35 మంది నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ ( ఎన్ఎస్పి ) కి ఎంపికైనారు. తెలంగాణ స్టేట్ ఇంటర్మీడియట్ బోర్డు 2025 విద్యా సంవత్సరానికి గాను మెరిట్ స్కాలర్షిప్ అర్హత సాదించిన విద్యారుల జాబితా ప్రకటించగా వారిలో శ్రీవాణి విద్యార్థినులు 35 మంది అర్హత సాధించడం విశేషం. సీనియర్ ఇంటర్ లో 900 మార్కులు దాటిన 53 మంది లో 35 మంది సెలక్ట్ అయ్యారని ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి గురువారం తెలిపారు. క్రమశిక్షణ తో కూడిన నాణ్యమైన విద్యను అందించడం వల్లే తమ కళాశాల విద్యార్థినులు ఎక్కువ సంఖ్యలో ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి తెలిపారు.




## మొదటి మ్యాచ్‌లో విజయం సాధించిన రమేష్ స్కై స్కూల్ జట్టు

పెనుబల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త:



కొత్తగూడెం లో బుధవారం నుండి ప్రారంభమైన రాజీవ్ గాంధీ మెమోరియల్ అండర్ 14 ట్రోఫీలో పెనుబల్లి రమేష్ హై స్కూల్ క్రికెట్ జట్టు పాల్గొన్నది. బుధవారం శ్రీ చైతన్య ఖమ్మం జట్టుతో ఆడిన మొదటి మ్యాచ్లో రమేష్ స్కై స్కూల్ జట్టు మూడు రన్స్ తేడాతో విజయం సాధించింది. రమేష్ స్కై స్కూల్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 12 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. జట్టులో బాలమణి కంత అత్యధికంగా 27 పరుగులతో రాణించి ప్రత్యర్థి జట్టుకు 71 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. 71 పరుగుల టార్గెట్ తో బ్యాటింగ్ కు దిగిన శ్రీ చైతన్య ఖమ్మం జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 67 పరుగులు చేసింది. రమేష్ స్కై స్కూల్ జట్టు కెప్టెన్ షేక్ ముజాహిద్ మూడు ఓవర్లు అద్భుత బౌలింగ్ చేసి కేవలం ఆరు పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నది. ఉత్కంఠంగా సాగిన ఆఖరి ఓవర్లో ప్రత్యతి జట్టు ఒక ఓవర్ లో 8 పరుగులు చేయాల్సి ఉండగా అద్భుత బౌలింగ్ తో కేవలం నాలుగు పరుగులు మాత్రమే ఇచ్చి 67 పరుగులకే కట్టడి ఘన విజయం సాధించారు. బ్యాటింగ్ లో 27 పరుగులతో పాటు ఒక్క వికెట్ తీసిన బాలమణి కంత కు ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అవార్డు దక్కింది. బౌలింగ్ లో బ్యాటింగ్ లో అద్భుత ప్రతిభ కనబర్చిన జట్టు సభ్యులకు కోచ్ మారుతి శ్రీను, రమేష్ స్కూల్ ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

## మా కూలి ధరలు పెంచండి

### - ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ)

### - యాజమాన్య సంఘాల నేతలకు నోటీసులు

వేంసూర్, ఆగష్టు 7, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల కిరాణం,సిమెంట్ మరియు ఐరన్ వ్యాపార సముదాయాలకు వచ్చే వస్తువుల మూటలను లారీల,ఆటోల నుండి దిగుమతి మరియు ఎగుమతి చేసే సీఐటీయూ అనుబంధ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఆయా వ్యాపార సంస్థల యాజమాన్యా సంఘాల నేతలైన దోసపాటి ఆంజనేయులు,ముచ్చనపల్లి వీరభద్రరావు లకు,వ్యాపారులకు తమ కూలీ ధరలు పెంచాలని గురువారం సాయంత్రం నోటీసులు ఇచ్చారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పర్స అప్పారావు లు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్స రాలకు ఓ సారి కూలీ ధరలను యజమానులు కార్మికులు కలసి చర్చల ద్వారా సామరస్యంగా పెంచుకుంటామని ఇప్పటికీ ధరలను పెంచి రెండు సంవత్స రాలు పూర్తయి వారం రోజులు గడిచిందని గతంలో ఇస్తున్న కూలీ ధరలకన్నా 50 శాతం పెంచాలని కోరుతూ యజమానులకు ఇచ్చిన నోటీసులలో పేర్కొన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్జెల్లి సత్యనారాయణ,కనపర్తి కృష్ణ,ఈడా రామారావు,దారా నాగరాజు,పూరేటి సాయి,కనమాల దిలీప్, పూరేటి రవితేజ,పూరేటి శ్రీను, ముత్తయ్య,పూరేటి నాగేశ్వరరావు,గోపి,రాంబాబు, కనమాల నాగరాజు,జోజీ,నడ్డి ప్రసాద్,వేమవరపు.శ్రీను,రావూరి రమేష్,దారా.వీరయ్య,గజ్జెల్లి వెంకటేశ్వరరావు,గోదా పాపారావు,గుంట్రూ బజారు, వేము రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# శివుడుకి సిగ్నల్ ఇస్తున్న వ్యవసాయ బావి,....పాశంతో సిద్ధంగా ఉన్న శివుడు?

-శివాలయం ముందే పొంచి ఉన్న ప్రమాదం!

-వాహనదారుల మరణిస్తే, మృత్యు ధర్మమా?అధికారుల నిరక్ష      ్యమ్లా??

-ఈ నిరక్ష      ్యంలో ప్రయాణికులు గాయాలతో బాయటపడేనా? లేక వారి కాయాం మాయమోనా??..

-ప్రశ్నార్థకంగా ప్రయాణికుల ప్రాణాలు...

**తిరుమలాయపాలెం, ఆగస్టు 07(ప్రభాత వార్త):**





మండల పరిధిలోని ఒక గ్రామంలో వ్యవసాయ బావి ఉన్న పరిస్థితి చూస్తే, ఒక పక్క శివుడి గుడికి దారి, మరోపక్క యమలోకానికి దారి అన్నట్లుగా ఉంది. శివాలయం కు వచ్చే భక్తులు కోరుకుంటే శివుడు వరాలు ఇస్తాడో లేదో తెలియదు కానీ, ఆ రోడ్డుపై ప్రయాణించే వాహనాదారులు ఆదమరిస్తే మాత్రం శివుడి పాశంకు బలిగాక తప్పదు అనే విధంగా ఉంది అక్కడి పరిస్థితి.!తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం శివారులో కేశవపురం,తెట్టెలపాడు క్రాస్ రోడ్ లో ఉన్న శివాలయం గుడికి ఎదురుగా ఎన్నో ఏండ్లుగా అతి లోతైన ఓ వ్యవసాయ బావి ఉంది. ఇది స్వయాన శివుడి గుడి ఎదురుగా ఖమ్మం, వరంగల్ రహదారి పక్కనే ఉంది. ప్రస్తుతానికి ఆ బావి వాడకంలో లేనట్టు తెలుస్తుంది. వివిధ వాహనాలపై ప్రయాణించే ప్రయాణికులకు ఈ బావి పెను ప్రమాదకరంగా ఉంది. నిత్యం వివిధ వాహనాలపై ప్రజలు రద్దీగా తిరిగే ప్రధాన రహదారి అది. అయినా భూమి యజమానిగాని,అధికారులుగాని రోడ్డుకు సుమారు ఒక మీటరు దూరంలో ఉన్న బావికి ఎటువంటి అడ్డుగోడలు నిర్మించకుండా, కేవలం ఒక భారీ గేటు ఒక నాలుగు కర్రలు అడ్డుపెట్టి చేతులు దులుపుకున్నారు.అధికారులు కూడా అనేకసార్లు వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ఆ రహదారి నుండే పాలకుల వెంటే వెళ్తున్నప్పటికీ అది వారికి కనపడకపోవడం ఏంటా అని ప్రజలు మండిపడుతున్నారు. పాలకులకు, అధికారులకు ప్రజల ప్రాణాలు అంటే లెక్కలేనట్టుగా వ్యవహరించటం బాధాకరమని, ఆ రోడ్డుపై వెళ్లే వాహనాదారుల ప్రయాణంలో ఏ కొంచెం పొరపాటు జరిగిన రెప్పపాటులో ప్రమాదాలు జరుగుతాయని, ఈ ప్రమాదాలతో చిన్న చిన్న గాయలతో బయటపడితే పరవాలేదు కానీ అంత లోతైన బావిలో పడితే వారి ప్రాణాలు శివుడి పాశంకు అంకితం అవుతాయని వారు తెలుపుతున్నారు...

**అధికారులు సరే, శివుడైనా కాపాడుతాడా.?**

ఆ ప్రదేశంలో ప్రమాదాలు జరగకుండా ఎలాగో అధికారులు చర్యలు లేవు సరే, ఎదురుగా ఉన్న శివుడైన ప్రజల ప్రాణాలు కాపాడుతాడా? లేక పురాతన కథలలో చెప్పినట్టుగా వారి పరమ భక్తులను మాత్రమే కాపాడుతాడా? అసలు యమధర్మరాజు అంటేనే అందరు భయపడతారు. ఎందుకంటే మనుషుల ఆయుషు ముగిసిందని ప్రాణాలను తీసేది ఎముడే కాబట్టి. కానీ యముడేకే గురువైన శివుడును ఎందుకు దేవుడిగా పూజిస్తున్నారు? చరిత్ర ఆధారంగా అసలు యముడు కేవలం శివుడి ఆదేశాలను అనుసరించే బంటుడని, అసలు సంహారకర్త శివుడేనని, మహా శివభక్తుడు మార్కండేయ ఆయుషు తీరిందని యముడి మార్కండేయ ప్రాణాలను తీయబోగా.. యముడిని సైతం చంపి మార్కండేయ ప్రాణాలను కాపాడి, చంపిన యముడునుబ్రతికించిన గొప్ప శక్తివంతుడు శివుడని పురాణ కథలు చెబుతున్నాయి. ఆ సంఘటనతో శివుడి భక్తుల ప్రాణాలు తీయాలంటే యముడు భయపడతాడు. కొన్ని సందర్భాల్లో భక్తుల ప్రాణాల ను సైతం తీయడానికి స్వయంగా శివుడే వచ్చిన కథలను కూడా మనం విన్నాం! మరి అవకాశం వస్తే పాశం వదిలి ప్రాణాలను హరించే శివుడు, ప్రజల ప్రాణాలను కాపాడుతాడా? లేక యముడికి సిగ్నల్ ఇచ్చి యమపాశం విసరమంటాడా? పొరపాటున అక్కడ ప్రజలు ప్రాణాలు కోల్పోతే అది మృత్యు ధర్మం అనుకోవాలా?అధికారుల నిరక్ష      ్యం అనుకోవాలా? ఈ సందేహాలతో ప్రజలు సతమతం అవుతుండగా, వాహనాలపై ప్రయాణించే ప్రయాణికుల ప్రాణాలు మాత్రం ప్రశ్నార్థకంగా మారాయి. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వ అధికారులు స్పందించి వాడకంలో లేని ఆ వ్యవసాయ బావిని పూడ్చాలని, లేదా ప్రమాదాలు జరగకుండా బావి చుట్ట బలమైన

# బౌద్ధ స్తూపాన్ని గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :**

నేలకొండపల్లి లోని బౌద్ధ స్థూపాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వెల్లడించారు. జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా గురువారం నేలకొండపల్లి లోని బౌద్ధ స్తూపంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష ్మయ్యతో కలిసి సందర్శించారు. బౌద్ధ స్తూపం వద్ద క్షేత్రస్థాయిలో జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంచి పర్యాటక ప్రదేశంగా బౌద్ధ స్తూపంను అభివృద్ధి చేయాలని అన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనుల విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఇప్పటికే రూ. 2.5 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఆయన చెప్పారు. పర్యాటకుల బసకు విడిది కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు. మ్యూజియం, బౌద్ధ మెడిటేషన్ హాల్, బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు, మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు. మౌళిక వసతుల కల్పన చేయాలన్నారు. రెస్టారెంట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్క్, బాలసముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలన్నారు. బౌద్ధ స్థూపానికి బాల సముద్రం చెరువును అనుసంధానం



చేసి, అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చున్నారు. ప్రతి కట్టడం బౌద్ధ శైలిని పోలి ఉండేలా చూడాలన్నారు. బౌద్ధ స్థూపం వద్ద ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు, ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ, పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. హెరిటేజ్ కన్సల్టెంట్ ని సంప్రదించి, బుద్ధవనానికి దీటుగా బౌద్ధస్తూపాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో యం. యర్రయ్య, ఎంపీవో శివ, ఆరై అల్లం రవికుమార్ , పర్యాటక శాఖ డిఇ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ అసోసియేట్ చీఫ్ కన్సల్టెంట్ వెంకటేష్, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జీళ్ళచెరువు బీసీ కాలనీలో ఘనంగా ముత్యాలమ్మ జాతర

### 21 ద్రవ పదార్థాలతో మహాభిషేకం చేసిన భక్తులు

**కూసుమంచి, ఆగస్టు 7, (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని బీసీ కాలనీలో గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో వైభవంగా ముత్యాలమ్మ పండుగ జరిగింది. భక్తులందరూ జలబిందెలతో ముత్యాలమ్మ అమ్మవారికి జలాభిషేకంతో పాటు పాలు, పెరుగు, నెయ్యి, తేనే, కొబ్బరి, చెక్కర



లాంటి 21 రకాల ద్రవపదార్థాలతో ప్రత్యేకంగా అభిషేకం చేశారు. అనంతరం బోనాలతో గ్రామంలో ప్రదర్శనగా ముత్యాలమ్మ దేవాలయంకు చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించారు. పెంద్ర అంజయ్య, ఎల్లమ్మ దంపతులు పట్టువస్త్రాలను అమ్మవారికి అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలందర్ని ముత్యాలమ్మ అమ్మవారు చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పెంద్ర ప్రసాద్, ఎర్రయ్య, వెంకన్న, వీరబాబు, హరీష్, రమేష్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, నరేష్, చంటీ, రిక్కి, తరుణ్, గురువులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# అవెన్యూ ప్లాంటేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

ఎంపీడీవో యం. యర్రయ్య వెల్లడి

నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :



అవెన్యూ ప్లాంటేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్య వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ నందు అవెన్యూ ప్లాంటేషన్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం. యర్రయ్య మాట్లాడుతూ నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో దాదాపు కిలోమీటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా 500 మొక్కలు నాటే విధంగా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. అదే విధంగా ప్రతి గ్రామ పంచాయతీలో రెవెన్యూ ప్లాంటేషన్ పనులను పంచాయతీ కార్యదర్శులు వెంటనే ప్రారంభించాలని ఆయన చెప్పారు. నిరక్ష      ్యం చేస్తే సహించేది లేని ఆయన హెచ్చరించారు. ప్రతి పంచాయతీకి తోరణాలు మాదిరిగానే రహదారికి ఇరువైపులా మొక్కలు నాటాలని ఆయన సూచించారు. నర్సరీలో మొక్కలు సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి మొక్కకు లెక్క కచ్చితంగా ఉండాలని ఆయన సూచించారు. జిల్లా లోనే నేలకొండపల్లి మండలము ఆదర్శంగా ఉంచేలా మొక్కల పెంపకం చేపట్టాలని ఆయన చెప్పారు. ప్రతి పంచాయతీకి ఇచ్చిన లక్ష      ్యంను నెరవేర్చాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం.

### -కాకరవాయి వైద్య అధికారిణి డాక్టర్, సంధ్య

**తిరుమలాయపాలెం, ఆగస్టు 07(ప్రభాత వార్త):**

గ్రామీణ ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని కాకరవాయి వైద్య అధికారిణి, ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్" సంధ్య తెలిపారు. ఏ.ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు సమయ పాలన పాటించి బయటి రోగుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిరోజు ఆశాలతో ఫీవర్ సర్వే చేపిస్తున్నామని ఆమె తెలిపారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కువగా దోమల ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, ఆశాలు ఇంటింటి సర్వేలో భాగంగా వారికి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మురుగు కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేస్తున్నామని, దోమల నివారణ మందులు పిచికారి చేస్తున్నామన్నారు. అలాగే తాగునీరు కాచి వడపోసి తాగాలని, బయట ఆహార పదార్థాలు తీసుకోకుండా వేడి ఆహార పదార్థాలు భుజించాలని, జంక్‌ఫుడ్‌లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా భోజనానికి ముందు చేతులు కడుక్కొని పరిశుభ్రత పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని ప్రజలకు సూచించారు.



# జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రోప్ వే ఏర్పాటుతో ఖమ్మం ఖిల్లాకు పూర్వ వైభవం**

**ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి, నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించి పర్యాటక అభివృద్ధి పనుల పరిశీలన చేసిన కలెక్టర్**



**ఖమ్మం, ఆగస్టు 7, ప్రభాత వార్త:** ఖమ్మం జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి నేలకొండపల్లి లోని బౌద్ధ స్థూపాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ. 29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఇట్టి నిధులలో రూ. 15 కోట్లు ఖమ్మం నగరపాలక సంస్థ, రూ. 14 కోట్లు టిజియుఐడిసి సమకూర్చుతున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. కలకత్తా కు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు. జాఫర్ బావి, ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక పాంతంగా మారుతుందని అన్నారు. తలపెట్టిన పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని తెలిపారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపాన్ని మంత్రివర్యుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్యతో కలిసి బౌద్ధస్తూపాన్ని సందర్శించారు. చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనుల విషయమై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఇప్పటికే రూ. 2.5 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. పర్యాటకుల బసకు విడిది కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు. మ్యూజియం, బౌద్ధ మెడిటేషన్ హాల్, బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు, మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు. మౌళిక వసతుల కల్పన చేయాలన్నారు. రెస్టారెంట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్క్, బాలసముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలన్నారు. బౌద్ధ స్థూపానికి బాల సముద్రం చెరువును అనుసంధానం చేసి, అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చన్నారు. ప్రతి కట్టడం బౌద్ధ శైలిని పోలి ఉండేలా చూడాలన్నారు. బౌద్ధ స్థూపం వద్ద ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు, ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ, పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. హెరిటేజ్ కన్సల్టెంట్ ని సంప్రదించి, బుద్ధవనానికి దీటుగా బౌద్ధస్తూపాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పర్యాటక శాఖ డిఇ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ అసోసియేట్ చీఫ్ కన్సల్టెంట్ వెంకటేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.



# డంపింగ్ యార్డులో ప్లాంటేషన్ను పరిశీలించిన హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 7 ప్రభాత వార్త**

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని డంపింగ్ యార్డ్‌లో ఉన్న ప్లాంటేషన్ ప్రాంతాన్ని గురువారం ఆర్టికల్చర్ ఆఫీసర్ రాధిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టికల్చర్ ఆఫీసర్ రాధిక ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ లో సుమారు 8 ఎకరాల విస్తీర్ణంలో 6వేల మొక్కలకు పైగా నాటినట్లు ప్రభాత వార్తకు ఆమె తెలిపారు . ఈ ఏడాది సకాలంలో వర్షం పడటం వలన మొక్కల ఉన్నట్లు ఆమె తెలిపారు .సంరక్షణ, నీటి సరఫరా వంటి అంశాలను సమీక్షి ంచారు. పర్యావరణ హితానికి అనుగుణంగా మొక్కలను సంరక్షి స్తూ, మరింత హరిత వాతావరణం ఏర్పరచేందుకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆర్టికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతూ, మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, ప్లాంటేషన్ ప్రాంతాలలో నాణ్యమైన నిర్వహణ ఉంటే మాత్రమే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

# పాఠశాల ఆవరణలు పరిశుభ్రంగా ఉంచాలి

**విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలి**

**సీజనల్ వ్యాధులకు పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్**



**భద్రాచలం ప్రభాతవార్త 07 ఆగస్టు 25**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే పి జి హెచ్ ఎం లు మీ పాఠశాలలో ఉన్న జిపిఎస్ పాఠశాలల పిల్లలతో పాటు మీ పరిధిలో ఉన్న జిపిఎస్ పాఠశాలల్లో ఉద్దీపకం2 వర్క్ బుక్ నిర్వహణ విద్యార్థులకు ఏ విధముగా బోధిస్తున్నది తప్పనిసరిగా పరిశీలించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో పీజీహెచ్ఎం, హెచ్ఎంలతో ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల్లో అమలావుతున్న మెనూ మరియు పాఠశాలలో జరిగే పరిణామాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీహెచ్ఎంలు మరియు హెచ్ఎంలు మీ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులతో పాటు 3,4,5, తరగతుల ప్రైమరీ స్కూల్లో చదివే పిల్లలపై కూడా ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, ప్రతి ఆశ్రమ పాఠశాలల్లో గత సంవత్సరం ప్రవేశపెట్టిన ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్ బుక్ వలన విద్యార్థుల విద్యాభ్యాసం కొంత మెరుగుపడినట్లు నాకు అనిపిస్తుందని, ఈసారి ప్రవేశపెట్టిన ఉద్దీపకం టు వర్క్ బుక్ లోని అంశాలు ప్రతి విద్యార్థి అర్థం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని, నవంబర్ మాసంలో గుర్తింపు పొందిన ఎన్జీవోస్ ద్వారా పిల్లలకు ప్రతిభా పరీక్షలు ప్రవేశపెడతామని, ఈ పరీక్షల ద్వారా ఉద్దీపకం 2 ద్వారా పిల్లలు నేర్చుకున్నది వారి ప్రతిభ పాటవాలు ఏ మేరకు ఉన్నాయో తెలిసిపోతుందని అలాగే కెరీర్ గైడెన్స్ ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు గత సంవత్సరం అవగాహన కల్పించిన అంశాలు కొంతమంది పిల్లలకి అర్థం కాక వారు నేర్చుకున్నది కూడా వేసవి సెలవులు అయిన తర్వాత మర్చిపోయామని కొందరు పిల్లలు చెప్పడం నా దృష్టికి వచ్చిందని, అందుకు ప్రతి నెల రెండవ శుక్రవారం, నాలుగో శుక్రవారం మీ పరిధిలో ఉన్న ఏదో ఒక అధికారిని పిలిపించుకొని మీ పాఠశాలలోనే ఒక ఉపాధ్యాయుడుని నియమించి పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని, ప్రస్తుతం గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో 15 రోజులుగా కొన్ని పరిణామాలు జరుగుతున్నాయని, అది కేవలం పాఠశాలల్లో ఆధిపత్యం కోసం కొందరు ఇటువంటి వ్యవహారాలు కొనసాగిస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని, పీజీహెచ్ఎం నుంచి మొదలుకొని ఉపాధ్యాయులు మరియు సిబ్బంది వరకు ఐకమత్యంగా ఉండి ఇటువంటి పనులు చేయకుండా ఉండాలని, మన పాఠశాలల్లో జరిగేది ప్రతి సంఘటన నాకు తెలుస్తుందని, అంతేకాదు సీఎంఓ వరకు కూడా సమాచారం వెళ్ళిపోతుందని, మన పాఠశాలలను సీఎంఓతో పాటు మినిస్టర్లు ఎమ్మెల్యేలు కూడా మానిటరింగ్ చేస్తున్నారని, మినిస్టర్లు ఏ పాఠశాలకు వెళ్లిన యూనిఫామ్ మెనూ పై ఎక్కువగా ఫోకస్ చేస్తున్నారని, విద్యార్థులకు 40!! డైట్ 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని చెబుతున్నారని, హెచ్ఎంలు, వార్డేన్లు ఈ విషయాలను హెచ్చరికగా భావించి పిల్లలకు చెందవలసిన అన్ని ప్రయోజనాలు అందేలా చూడాలని అన్నారు. అలాగే పాఠశాలల్లో మేస్ కమిటీలు నియమించి వాటి జాబితా సోమవారం నాటికి డిడి ట్రైబల్ వెల్ఫేర్ కు అందజేయాలని, ప్రతి పాఠశాలలో వండిన ఆహారాన్ని హెచ్ఎం వార్డెన్ ల తో పాటు ఉపాధ్యాయులు, మేస్ కమిటీలు తిన్న తర్వాతనే మంచిగా ఉందని సర్టిఫై చేసిన తర్వాతనే పిల్లలకు వడ్డించాలని, సర్టిఫై చేసిన తర్వాత కూడా పిల్లలకు ఏమైనా జరిగితే సంబంధిత సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మెస్ కమిటీలకు ప్రొవిజినల్ జాబితా మరియు వాటి తాళాలు వారి వద్దనే ఉండేలా చూడాలని, పిల్లలు ఎవరైనా అనారోగ్యానికి గురి అయితే ఒకరోజు దాటితే వారిని దగ్గరలో ఉన్న పిహెచ్సికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించాలని, మీ దగ్గర పని చేసే ఏఎన్ఎం లకు ప్రత్యేకంగా మెడికల్ కిట్లు త్వరలో అందిస్తామని, వర్షాకాలం నడుస్తున్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు పెరగకుండా హెచ్ఎం వార్డెన్ ఉపాధ్యాయులు ,తొమ్మిదో తరగతి, పదో తరగతి పిల్లలతో అందరు కలిసి శ్రమదానం చేసి శుభ్రంగా చేయించుకోవాలని, వర్షాకాలం నడుస్తున్నందున నేను ఏ పాఠశాలకి వచ్చిన ముఖ్యంగా డైనింగ్ హాల్ ,ప్రొవిజనల్స్ డార్మెటరీ, మెస్ పైనే దృష్టి పెడతానని, కుక్, కామాటి, డైలీ వేజ్ వర్కర్లు కొన్ని ఇన్స్టిట్యూషన్లో సరిగా పనిచేయడం లేదని నా దృష్టికి వచ్చిందని పనిచేయని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ మాసం ఒకటవ తేదీ నుండి ప్రతి ఇన్స్టిట్యూషన్లో ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా హాజరు తీసుకునేలా యాప్ ను ప్రవేశపెడుతున్నామని అన్నారు. సంబంధిత ఏటిడివోలు మీ పరిధిలోని పాఠశాలలను వారానికి రెండుసార్లు తప్పనిసరిగా విజిట్ చేసి ఏదో ఒక సమయంలో పిల్లలకు వండుతున్న ఆహారాన్ని పరిశీలించాలని అన్నారు. పాఠశాలల్లో ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే పంపించాలని, విద్యార్థినీ విద్యార్థులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తప్పనిసరిగా హెచ్ఎం, వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏ సి ఎం ఓ రమేష్, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, రాధమ్మ, పీజీహెచ్ఎంలు, హెచ్ఎంలు డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.